


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


## 'అమరావతి' చరిత్రలో నిలిచిపోతుంది




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 88 | ఆదివారం 29 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3









# జర్నలిస్టుల సంక్షేమంలో ఎప్పుడూ ముందున్నా

గతంలో ఉమ్మడి ఎపిలో అనేక కార్యక్రమాలు చేపట్టా

వారికి ప్రాధాన్యక్రమంలో భూములు ఇస్తాను

సోషల్ మీడియా వ్యక్తిత్వ హననంపై ఆందోళన

ఐజెయూ సమవేశంలో సిఎం చంద్రబాబు

# సజ్జల తీరుపై మండిపడ్డ లోకేశ్

### ఆయన జ్ఞానం ఏపాటిదో తెలుసని ఎద్దేవా

వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. సజ్జల జ్ఞానం ఎంతవరకు ఉందో అందరికీ తెలుసని.. వైసీపీలో సజ్జల ఎవరు అని ప్రశ్నించారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని అసెంబ్లీలో తీర్మానంచేసినట్లు తెలిపారు. ఈరోజు రాత్రికి అసెంబ్లీ తీర్మానం ఢిల్లీకి వెళు_ుందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లు పెడతారని భావిస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1వ తేదీన కేంద్ర కేబినెట్‌లో ఈ బిల్లును ఆమోదించే అవకాశం ఉందని.. ఏప్రిల్ 2వ తేదీన పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి తెలిపారు.

# అమరావతిని అవమానించిన ఘనుడు జగన్

రాజధాని మహిళా రైతులపై కేసులు

ఆనాటి పాపాలను ఇంకా ఎలా మరచిపోగలం

అమరావతి రైతుల సుదీర్ఘ పోరాటం మరువలేనిది

అసెంబ్లీలో హోంమంత్రి అనిత ఆవేదన

అమరావతి శాతకర్ణి పాలనలో మహిళలకు ఎంతో గౌరవం దక్కిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాసనసభలో హోంమంత్రి మాట్లాడుతూ... అమరావతిని వైసీపీ వారు 'వేశ్యల రాజధాని' అని అవమానకరంగా వ్యాఖ్యానించడం ఎంతో బాధించిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు 1631 రోజుల పాటు పోరాడారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇది అత్యంత సుదీర్ఘ కాలం జరిగిన పోరాటం అని వివరించారు.

# చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

2లో

అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామి

అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందచేత



# భద్రాచలంలో గవర్నర్ దంపతులు

2లో

### భద్రగిరి మార్ట్ ను ప్రారంభించిన శుక్లా

భద్రాచలంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని పట్టాభిషేక మహోత్స వాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా దంపతులు తిలకించారు. బద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా సాగింది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు,గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈ ఉత్సవాన్ని తిలకించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు తొలిసారి వచ్చిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు ప్రజా ప్రతినిధులు , అధికారులు ఘన స్వాగతం పలికారు.







# పొంగులేటి రాజీనామా చేయాలి

2లో

మైనింగ్ అనుమతుల్లేకుండానే ఆ కంపెనీ పొంగులేటిది కాదంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడిన సీఎం - భార్య, కొడుకు దూరపు బంధువులా? - అసెంబ్లీలో హరీశ్‌రావు ధ్వజం - హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ - స్పీకర్ పోడియం వద్ద బైఠాయింపు బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం లూటీ - మంత్రుల దీటైన కౌంటర్లు

# బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దు

### ఐపిఎల్ ప్రారంభంతో యువతకు సిపి సజ్జన్నార్ హెచ్చరిక

2లో

బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా యువతను హెచ్చరించరు. ఐపీఎల్ సీజన్ మొదలవుతున్న తరుణంలో క్రికెట్‌ను కేవలం క్రీడగా ఆస్వాదించాలని, బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. వందలాది యాప్‌లను ప్రభుత్వం నిషేధించినప్పటికీ, ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికగా ఈ దందా కొత్త రూపం దాల్చింది. కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్ మాత్రమే కాకుండా ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై మా ప్రత్యేక నిఘా ఉంటుందని సజ్జన్నార్ హెచ్చరించారు. బెట్టింగ్ వల్ల అప్పులపాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దు.



# ఆర్‌బిఎల్ కుంభకోణంలో 139 కోట్ల లావాదేవీలు

### 13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

### సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన బ్యాంక్ సిబ్బంది

కరీంనగర్ కేంద్రంగా సాగుతున్న ఒక భారీ అంతర్జాతీయ సైబర్ నేరాల నెట్‌వర్క్‌ను కరీంనగర్ పోలీసులు ఛేధించారు. స్థానిక ఆర్‌బిఎల్ బ్యాంకును వేదికగా చేసుకుని సుమారు 139 కోట్ల రూపాయల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. 'ఆపరేషన్ క్రాక్ డౌన్'లో భాగంగా సాగించిన ఈ విచారణలో మ్యూల్ అకౌంట్ల ద్వారా సాగుతున్న ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటివరకు బ్యాంకు సిబ్బందితో సహా మొత్తం 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మోసంలో విస్తుపోయే నిజం ఏమిటంటే, సాక్షాత్తు బ్యాంకు మేనేజర్ , క్యాషియర్ నేరగాళ్లతో చేతులు కలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల్లో బాధితుల నుండి కొట్టేసిన సొమ్మును ఈ బ్యాంకులోని కరెంట్ అకౌంట్లలోకి మళ్లించేవారు. నిందితులకు సహకరించినందుకు గాను బ్యాంకు సిబ్బంది భారీగా లబ్ధి పొందినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులు సుమారు 2,000 మందితో ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి, కమిషన్ల ఆశ చూపి సామాన్య ప్రజల పేరుతో ఖాతాలను తెరిపించారు. ప్రతి లక్ష రూపాయల లావాదేవీకి అకౌంట్ హోల్డర్‌కు రూ. 2,000 కమిషన్ ఇస్తూ, వారి ఖాతాలను కేవలం ఒక ముసుగులా వాడుకున్నారు.

# పోలీసు నీడలో ఆకివీడు

21 మంది అరెస్టు.. రిమాండ్



# పవన్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

నియోజకవర్గ సమస్యలపై వినతులు



# ఆర్డీటీపై మాట నిలబెట్టుకున్నాం

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



## జర్నలిస్టుల సంక్షేమంలో ఎప్పడూ ముందున్నా

జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడడంలో తానే ముందున్నానని, ఉమ్మడి ఏపిలో అయినా, విభజిత ఏపిలో అయినా అనేక సంక్షేమ చర్యలు చేపట్టామని సిఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాల ప్రారంభ కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందని అన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి, ఇతరుల వ్యక్తిత్వ హననం చేయడానికే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. దీనిని ఎలా నియంత్రించాలో, ప్రజలను ఎలా చైతన్యపరచాలో మనమందరం ఆలోచించాలి. రాబోయే ఒకటి రెండేళ్లలో 3వ స్థానానికి, 2038 నాటికి 2వ స్థానానికి, 2047 లేదా 2050 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఎదిగే అవకాశముందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే గతంలో హైదరాబాద్‌లో ప్రెస్ క్లబ్‌లకు, జర్నలిస్టులకు విలువైన ప్రాంతాల్లో భూములిచ్చామన్నారు. అమరావతిలోనూ పాత్రికేయుల నివాసాల కోసం భూమి కేటాయించేందుకు సానుకూలంగా పరిశీలిస్తామని భరోసానిచ్చారు. మండల రిపోర్టర్లకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడం సహా జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యాన్ని పది లక్షల రూపాయలకు పెంచామని.. డెస్క్ జర్నలిస్టులకు, సబ్ ఎడిటర్లకూ అక్రిడిటేషన్, బస్సు ప్రయాణ రాయితీలు కల్పించామని చెప్పుకొచ్చారు. అమరావతిలో భూమి మానిటైజేషన్ ప్రాజెక్ట్ అయినప్పటికీ.. ఓ పద్ధతి ప్రకారం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకుంటాం. గతంలో కేవలం కమ్యూనిస్ట్ పార్టీలే తమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడానికి సొంత పత్రికలను కలిగిఉండేవి. కానీ.. నేడు రాజకీయ నాయకులే స్వయంగా మీడియా సంస్థలను నడుపుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైన ధోరణి. వృత్తిపరమైన మీడియా, రాజకీయ పార్టీల యాజమాన్యంలోని మీడియాల మధ్య స్పష్టమైన తేడా ఉండాలని నేను కోరుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఈ సందర్భంగా స్మరించుకున్నారు చంద్రబాబు. కరెంటులేక పొలాలు ఎండిపోతున్నాయని తాను అసెంబ్లీని వాయిదావేసి మరీ క్షేత్రస్థాయికి వెళ్లిన రోజులు గుర్తున్నాయన్నారు. '90వ దశకం చివరలో నేను విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టాను. దేశం కోసం, రాష్ట్రం కోసం నేను విద్యుత్ తీసుకొచ్చినా.. దురదృష్టవశాత్తూ 2004లో అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ఎప్పుడూ కలిసే సాగాలి. నేడు సమాజంలో విలువలు పడిపోవడం, సిద్ధాంతాలు మారిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టీ.రామారావును ఒకసారి 'మీరు కమ్యూనిజమా, సోషలిజమా లేక క్యాపిటలిజమా?' అని అడిగితే.. తానొక 'ఉత్తమ మానవతావాదిని' అని ఆయన సమాధానమిచ్చారు' అని ముఖ్యమంత్రి నాటి జ్ఞాపకాలను గురించి వివరించారు. హైదరాబాద్ అభివృద్ధి గురించి ఏపీ సీఎం మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామంటే నాడు అందరూ నవ్వుకున్నారు. కానీ పాతికేళ్ల తర్వాత నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గ్లోబల్ కాంపిటెన్సీ సెంటర్లలో 25 శాతం హైదరాబాద్‌కే వస్తున్నాయి. రాష్ట్ర విభజన కంటే కూడా 2019 నుంచి 2024 మధ్య జరిగిన విధ్వంసం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎక్కువగా నష్టపోయింది. మళ్లీ మనం అశ్రద్ధ చేస్తే, సమస్యలు వస్తాయనే విషయం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా మూడు రాజధానులని మాట్లాడారు. కొంతవరకు మీడియా అంతా కూడా దీనిని ఖండించారు, అయినా పట్టించుకోలేదని చంద్రబాబు చెప్పారు.

## సజ్జల తీరుపై మండిపడ్డ లోకేశ్

పార్లమెంట్‌లో వైసీపీ వాళ్లు ఏం చేస్తారో చూడాలన్నారు మంత్రి. అసెంబ్లీలోనే బిల్లుకు వాళ్లు రావాల్సి ఉందని.. వాళ్లు రాకపోవడంతో అమరావతిపై వైసీపీకి ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తుందన్నారు. అసెంబ్లీ జరుగుతుంటే సెక్యూరిటీ ఎంత ఉందో మీరే చూడండి. బ్లూ బుక్ ప్రకారం అందరూ ప్రోటోకాల్ ఇవ్వాల్సిందే. పాదయాత్రలో చంద్రబాబుకు సినిమా చూపిస్తామని జగన్ అన్నారు. ఆయన సినిమా ఏమిటో అందరికీ తెలుసు. ఆ సినిమా ఎలా ఆడిందో ప్రజలందరికీ తెలుసు. వైసీపీలో 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా వాళ్లు అసెంబ్లీకి రావడం లేదు. మేము మాత్రం 11 గంటలకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాము. 11 గంటలకు ముహూర్తం చూసి మరి పెట్టాము' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## అమరావతిని అవమానించిన ఘనుడు జగన్

ఈ ఉద్యమంలో చంటి బిడ్డలను ఎత్తుకుని, గర్భిణిలు, వృద్ధ మహిళలు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాడారని హోంమంత్రి గుర్తు చేశారు. ఆనాటి రైతులు చేసిన ఆ మహా పోరాటాన్ని కొనసాగించేలా ఈనాటి అసెంబ్లీ తీర్మానం ఉంటుందని అనిత అన్నారు. అమరావతిని కాపాడుకున్న ఈ చరిత్ర భావితరాలకు తెలియాలన్నారు. ఉద్యమ సమయంలో మహిళలపై పోలీసులు దాడి చేశారని, వారిని కొట్టారని, జుట్టు పట్టుకుని లాక్కెళ్లారని, బూటుకాళ్లతో తన్నారని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నప్పటికీ పోలీసులు అడ్డుకుని ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మహిళలు కట్టుకున్న చీరలపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని అనిత ఆరోపించారు. మహిళల పోరాటానికి మద్దతు ఇచ్చిన వారి ఆర్థిక మూలాలను దెబ్బతీశారని హోంమంత్రి మండిపడ్డారు. రైతులు పాదయాత్రలో భోజనం చేసే సమయంలో టెంట్లు కూల్చివేశారన్నారు. దీంతో మట్టిలో, రోడ్లపై కూర్చుని రైతులు అన్నం తినాల్సిన దారుణ పరిస్థితులు సృష్టించారని విమర్శించారు. ఇలాంటి అనేక దారుణాల నుంచి అమరావతిని మళ్లీ సాధించుకున్నామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కూడా అమరావతికి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళా రైతుల ఉద్యమాన్ని గుర్తు చేసుకుని ఈరోజు అసెంబ్లీలో అమరావతి తీర్మానానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో గవర్నర్ దంపతులు

బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ హెలీప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి గవర్నర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ఐటిడిఏ ఆధ్వర్యంలో భద్రాచలంలో - భద్రగిరి మార్ట్ ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. మార్ట్ లో విక్రయానికి ఉంచిన గిరిజన ఉత్పత్తుల గురించి భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్ట్ అధికారి డేవిడ్ లు గవర్నర్ కు వివరించారు. గిరిజన ఉత్పత్తులను పరిశీలించి, పలు ఉత్పత్తులను గవర్నర్ దంపతులు కొనుగోలు చేశారు.

## పొంగులేటి రాజీనామా చేయాలి

రాష్ట్రంలో కంచే చేను మేస్తే.. అన్నట్లుగా మంత్రులే అక్రమాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎసఎల్పీ ఉపనేత హరీశ్‌రావు అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ.. ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలో శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలోని జీవో 111 ప్రాంతంలో ఎలాంటి మైనింగ్, పర్యావరణ అనుమతుల్లేకుండా అక్రమ మైనింగ్ చేస్తోందని ఆరోపించారు. మినరల్ డీలర్ లైసెన్స్, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, కనీసం రిజిస్ట్రేషన్ కూడా లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని తెలిపారు. సీనరేజ్ చెల్లించకుండా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని, విద్యుత్ కనెక్షన్ కూడా తీసుకోలేదని, డీజిల్ జనరేటర్లతోనే భారీ ఎత్తున మైనింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకు నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం శాసనసభలో మైనింగ్ పద్దులపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రి పొంగులేటిపె తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో సభలో గందరగోళం చెలరేగింది. విపక్ష బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టిన 'హౌస్ కమిటీ' డిమాండ్, అధికార పక్షం ఇచ్చిన గట్టి కౌంటర్లతో సభ స్తంభించింది. మూసీని ప్రక్షాళన చేస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల ఇళ్లను తొలగిస్తున్నారని, కానీ.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌తో మూసీ నది, గండిపేట, హిమాయత్‌సాగర్ కలుషితం అవుతున్నాయని మైనింగ్ అధికారులు చెప్పినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మరోవైపు పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తమ్ముడికి చెందిన స్టోన్‌క్రషర్ యూనిట్‌లో చిన్న తప్పు జరిగిందంటూ రాత్రికి రాత్రే అరెస్టు చేసి నెలరోజులు జైల్లో పెట్టారని గుర్తుచేశారు.

## ఆర్‌బిఎల్ కుంభకోణంలో 139 కోట్ల లావావేవీలు

బ్యాంకులోని కరెంట్ అకౌంట్ల ద్వారా జరిగిన ఈ వందల కోట్ల లావాదేవీలు పోలీసులకు అనుమానం కలిగించాయి. ఖాతాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించగా, దేశవ్యాప్తంగా జరిగిన సైబర్ నేరాల సొమ్ము ఇక్కడికే చేరుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ అక్రమ సొమ్ము కేవలం దేశానికే పరిమితం కాకుండా చైనా , దుబాయ్ వంటి దేశాలకు కూడా మళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆర్‌బిఎల్ బ్యాంకుతో పాటు నగరంలోని మరో రెండు మూడు ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ఇదే తరహా అక్రమాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ప్రస్తుతం అరెస్ట్ అయిన 13 మంది నిందితులను విచారిస్తున్న పోలీసులు, ఈ చైన్ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొంత మంది కీలక వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. ప్రజలు తమ బ్యాంకు ఖాతాలను ఇతరులకు వాడటానికి ఇచ్చి అనవసరమైన చిక్కుల్లో పడకూడదని, తక్కువ శ్రమతో వచ్చే అదనపు ఆదాయం వెనుక పెద్ద మోసాలు ఉండవచ్చని కరీంనగర్ పోలీస్ యంత్రాంగం హెచ్చరిస్తోంది. 'ఆపరేషన్ క్రాక్ డౌన్' ద్వారా ఈ నెట్‌వర్క్ మూలాలను పూర్తిగా చేధిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దు

మీ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా మా వాట్సాప్ నంబర్ 94906 16555 కు సమాచారం ఇవ్వండని శనివారం వీడియో షేర్ చేశారు. క్రికెట్ అభిమానులకు ఐపీఎస్-2026 పండుగ మొదలైంది. శనివారం రాత్రి 07:30 గంటలకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. ఐపీఎల్ 19వ సీజన్ మే 31 వరకు నిర్వహించనున్నారు. ఈ లీగ్‌లో మొత్తంగా 10 జట్లు తలపడనుండగా.. 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే, ఐపీఎల్ అంటే గుర్తొచ్చే మరో విషయం బెట్టింగ్. ఈ సమయంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతుంటారు. అమయాక యువతను లక్ష్యంగా చేసుకుని కోట్లు దండుకుంటుంటారు. ఐపీఎల్ వేళ వందల కోట్ల రూపాయలు చేతులు మారుతుంటాయి. ఈ సందర్భంగా యువతకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. బెట్టింగ్ వల్ల అప్పులు పెరిగి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దాని జోలికి వెళ్లకుండా క్రికెట్‌ను కేవలం క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని యువతకు పిలుపునిచ్చారు

## బెంగాల్లో గెలిచాక ఢిల్లీలో పాగా వేస్తాం
### మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్లో శుక్రవారం రామనవమి శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఘర్షణలు చోటుచేసుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. పశ్చిమబెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే బీజేపీ దేశంలో అధికారం కోల్పోవడం ఖాయమని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని స్వాధీనం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్తానని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇళ్ల పైకి బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలందరినీ బయటకు గెంటేస్తారని మమత ఓటర్లను హెచ్చరించారు. తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటూ బీజేపీ నేతలు అన్ని హద్దులను దాటుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ ఆదేశాల మేరకే ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా 'సర్' పక్రియ చేపట్టిందని ఆరోపించారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పావులా వాడుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల అక్కడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మమత ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారికి తమ ప్రభుత్వం గృహవసతితోపాటు రూ.10 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో గెలువగానే దేశంలోని ఇతర రాజకీయ పార్టీలతో కలిసి కేంద్రంలో బీజేపీని గద్దె దించుతానని హెచ్చరిక చేశారు.

## చలో హైదరాబాద్‌కు ఆశాల పిలుపు
### ఎక్కడిక్కడే పోలీసుల అరెస్ట్

చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్‌టీయూ నేతలు, ఆశావర్కర్లు ముందస్తుగా అనుమతులు తీసుకున్నారు. కానీ ర్యాలీకి పర్మిషన్ ఇచ్చినట్లే ఇచ్చి బీఆర్‌టీయూ ఆశావర్కర్లను అక్రమంగా అరెస్టు చేసారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్; కార్యదర్శి మారయ్యను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. పోలీసుల తీరుపై ఆశావర్కర్లు, బీఆర్‌టీయూ నేతలు మండిపడుతున్నారు. ధర్నాకు అనుమతులు ఇచ్చిన తర్వాత ఎందుకు అరెస్టు చేస్తున్నారని పోలీసులను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవమిదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## బస్సును ఢీకొన్న కంటెయినర్

వైరా పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. భద్రాచలం వెళ్తున్న ఖమ్మం బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో 25 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

## పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం
### నియామకాల్లో తీరని జాప్యం
### ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ అదే వైఖరి
### అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్

పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్‌ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు తగ్గిందని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్ ఎ÷-లాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

## గోదావరిలోకి దూకి తల్లీబిడ్డల ఆత్మహత్యాయత్నం
### వెంటనే నదిలోకి కాపాడిన మత్స్యకారులు

భద్రాచలం గోదావరి వంతెన పై శనివారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఓ మహిళ తన చిన్నారితో సహా వంతెనపై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.స్థానికుల కథనం ప్రకారం పాల్వంచకు చెందిన ఆ మహిళ శనివారం మధ్యాహ్నం తన బిడ్డతో కలిసి భద్రాచలం గోదావరి వంతెన వద్దకు చేరుకుని చిన్నారితో సహ నదిలోకి దూకింది. గమనించిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో స్థానికంగా ఉన్న మత్స్యకారులు వారిని వెంటనే కాపాడారు. క్షేమంగా తల్లీబిడ్డను బయటకు తీసుకువచ్చి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వారి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## మంటలు చెలరేగి కారు దగ్ధం

బీబీనగర్ మండలం పరిధిలో జైన్ కంపెనీ సమీపంలో కేపాల్ వద్ద ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ కారు వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కారు ఇంజిన్ నుంచి మంటలు రావడాన్ని గమనించిన కారు యజమాని అప్రమత్తమై వాహనం ఆపి, అందులో నుంచి దిగడంతో ప్రాణాపాయం తప్పింది. ఇది గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. కానీ మంటలు వేగంగా వ్యాపించడంతో కారు మాత్రం పూర్తిగా దగ్ధమైంది.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం దారుణం
### డిమాండ్ బుక్స్‌లో అవుట్ కమ్ బడ్జెట్ ముద్రించారు
### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్‌కు సంబంధించి డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారో? సర్కస్ నడిపిస్తున్నారో అర్థం కావడం లేదంటే నిప్పులు చెరిగారు. జగదీశ్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. డిమాండ్ బుక్స్‌లో అవుట్ కమ్ బడ్జెట్ ముద్రించారని తెలిపారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి తన సొంత ఆర్థిక కారణాలపై బిజీగా ఉన్నట్లు అనిపిస్తుందని విమర్శించారు. తప్పు చేసి సరిదిద్దుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవుట్ కమ్ బ్జడెట్, ఈ ఏడాది గ్రాంట్స్ బుక్‌లు ఒకేలా ఉన్నాయని విమర్శించారు. గతంలో సాధించిన ఫలితాలు, ఈ ఏడాది గ్రాంట్స్‌పై ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. డిమాండ్ బుక్, అవుట్ కమ్ బ్జడెట్ బుక్ ఒకేలా కాపీ పెస్ట్ చేశారని అన్నారు. ఉన్నది ఉన్నట్లు రెండు బుక్‌లు తయారుచేస్తే.. ప్రభుత్వం ఎలా నడుపుతున్నారని ప్రశ్నించారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులపై ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇది పొరపాటు కాదు నేరమే అని స్పష్టం చేశారు. తక్షణమే తప్పును సర్దుకొని సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో ఇదే విషయమై మాట్లాడతానని స్పష్టం చేశారు.

## వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగుల మృతి
### ఆకస్మిక గుండెపోటుతో మృతిపై ఆందోళన

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ స్థాయి వ్యవసాయ పరిశోధన, విద్యా నిర్వహణ సంస్థలో వరుస గుండెపోటు మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులు మరణించడం అక్కడి సిబ్బందిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

తాజాగా శుక్రవారం రాత్రి అనిల్ కుమార్ అనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మరణించాడు. బిహార్‌కు చెందిన అనిల్ కుమార్ ట్రైనింగ్ నిమిత్తం హైదరాబాద్‌లోని నార్మ్‌కు వచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలాడు. అతనికి చికిత్స అందించేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గత ఆదివారం కూడా నార్మ్‌లో విషాదం చోటుచేసుకుంది. సైంటిస్ట్ దామోదర్ రాత్రి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుతో మరణించాడు. ఇలా వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులు గుండెపోటుతో మరణించడంతో నార్మ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జిల్లాలో జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్‌కు శ్రీకారం





**ప్రభుత్వ సంస్థల్లో చెత్త నిర్వహణకు సమగ్ర కార్యాచరణ ప్రారంభం**

**40 రోజుల్లో చెత్త రహిత సంస్థల లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, మార్చి 28(నంది పత్రిక):-** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్" (చెత్త రహిత సంస్థలు) కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా తెలిపారు. శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని దేవనగర్‌లో "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్" థీమ్‌తో నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ రాజకుమారి ప్రారంభించారు. పురపాలక ప్రాథమిక పాఠశాల వరకు సాగిన ఈ ర్యాలీలో కలెక్టర్ స్వయంగా పాల్గొని పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కంపోస్ట్ పిట్‌ను ప్రారంభించి, దాని నిర్వహణపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థల్లో చెత్త నిర్వహణను శాస్త్రీయంగా, క్రమబద్ధంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని 1363 ప్రభుత్వ పాఠశాలలు, 1663 అంగన్‌వాడీ కేంద్రాలు, 153 సంక్షేమ వసతి గృహాలతో సహా సహా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఈ కార్యక్రమంలో చేర్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సంస్థలో మూడు రకాల డస్ట్‌బిన్‌ల ద్వారా చెత్తను వేర్వేరుగా సేకరించడం జరుగుతోందన్నారు. తడి చెత్తను కంపోస్ట్ పిట్‌లలో ఎరువుగా మార్చడం, పొడి చెత్తను వేరు చేసి విక్రయించడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. ప్రమాదకర చెత్తను సురక్షితంగా మున్సిపాలిటీ/పంచాయతీకి అప్పగించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు చెత్త విభజన, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఇంటి వద్ద కంపోస్టింగ్ విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక బృందాల ద్వారా కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తూ, కిచెన్ గార్డెన్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని 4045 రోజులలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ సంస్థలు పరిశుభ్రంగా, పర్యావరణ అనుకూలంగా మారడమే కాకుండా ప్రజల్లో కూడా బాధ్యతాయుతమైన చెత్త నిర్వహణపై అవగాహన పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శివ నందీశ్వర హుండీ లెక్కింపు



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 28:** బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామంలోని శ్రీ శివ నందీశ్వర స్వామి దేవస్థానం కు సంబంధించిన శాశ్వత హుండీని లెక్కించారు. నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏడాదికి సంబంధించి హుండీని లెక్కించారు. హుండీలో 39,288 రూపాయలు వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శివ నందీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మద్దిగారి పుష్పరాజు, మండలి సభ్యులు ఈవో నాగప్రసాద్ మద్దిగారి పాపయ్య, మురళి, దేవస్థానం అర్చకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సంస్కృతినే మతంగా కలిగిన ఏకైక జాతి భారతజాతి

**-డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.**



**మిడుతూరు. మార్చి 28 . (నంది పత్రిక ):**శ్రేష్ఠమైన సంస్కృతినే మతంగా కలిగిఉన్న జాతి ప్రపంచంలో హిందువులేనని, భారతీయ సంస్కృతి, హిందూ సంస్కృతి వేరుకాదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. మిడుతూరు మండలం, రోళ్ళపాడు గ్రామంలో వెలసిన శ్రీ రామాలయంనందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తి.తి.దే. ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర శర్మ భక్తాదులందరితో సామూహిక సంకల్పపూర్వక పూజలు నిర్వహించి, గోవుయొక్క పవిత్రతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరెడ్డి వేంకట రామిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామి రెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్ ఎన్.చిన్న నారాయణ, అర్చకులు టి.మనోహర్ శర్మ, ఇ. వెంకటేశ్వర్లు గౌడు, ఇ. నారాయణ గౌడు, యోగి ఎల్లయ్యతో పాటు భజన మండలి సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



# ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లాష్ ఫ్లడ్స్ పై మాక్ డ్రిల్ నిర్వహణ





**నంద్యాల బ్యూరో, మార్చి28(నంది పత్రిక):-** రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ అవగాహన కార్యక్రమాల భాగంగా ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లాష్ ఫ్లడ్స్ (వరదలు)పై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని చెరువుకట్ట (వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశం)వద్ద ఫ్లాష్ ఫ్లడ్స్ పై మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. ఎఎస్పి ఎం. జావళి ఆల్ఫోన్స్, ఆర్డీఓ విశ్వనాథ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, ఆర్టీఓ శివనంద రెడ్డి, ఎఆర్డీ ఎస్పీ శ్రీనివాసరావు, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, ఏ ఆర్ రిజర్వు ఇన్స్పెక్టర్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ గతంలో తుఫానులు, వరదల సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు, రక్షణ చర్యలపై అధికారులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. రాష్ట్రం నుండి వచ్చిన ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు ప్రాక్టికల్ మాక్ డ్రిల్ ద్వారా వివిధ అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ప్రజలను సురక్షితంగా ఎలా తరలించాలి అనే అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎఎస్పి మందా జావళి ఆల్ఫోన్స్ మాట్లాడుతూ ముఖ్యంగా బోట్ క్యాప్‌సైజ్ అయినప్పుడు చేపట్టాల్సిన రెస్క్యూ ఆపరేషన్లు, బాధితులను రక్షించే విధానాలపై ప్రత్యక్షంగా ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించారన్నారు. అలాగే విపత్తు సమయంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఎంత కీలకమని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్లలో విభాగాల మధ్య సమర్థవంతమైన కోఆర్డినేషన్ ద్వారా ప్రాణ నష్టం తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరూ కలసికట్టుగా పనిచేస్తేనే అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలమని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విపత్తుల సమయంలో ఆందోళనకు లోనుకాకుండా తగిన జాగ్రత్తలు పాటించడం, ప్రాణనష్టం తగ్గించే టెక్నిక్స్ వినియోగం వంటి అంశాలను ఆర్డీఓ వివరించారు.

అంతేకాక అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సిపిఆర్ వంటి లైఫ్ సేవింగ్ విధానాలపై కూడా శిక్షణ అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మాక్ డ్రిల్‌ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ బృందానికి సహకరించిన అధికారులు కృ తజ్ఞతలు తెలిపారు.



# శీర్షిక: లంచం

**నంది పత్రిక:**

సమాజపు చెద
**లంచం...** వ్యవస్థను దహించే దారుణ
జ్వాల, చట్టం కన్నులకు చీకటి కప్పే
చీడపురుగు! మనసు పొరల్లో గుసగుసలాడే
గూఢ చెద,నీతి చెక్కను నిలువెత్తునా కొరికే
క్రూర చెదు. రంగుల హరివిల్లులా ఉన్న రేపటి
కలలను, కూల్చివేసే క్రూరమైన ముల్లు
కఠినమైనది! పైసల కక్కుర్తిలో ఫైలు అడుగు
కదలదు, చేతులు మారిన చోట సామాన్యుడి
ప్రాణం పోతుంది. ఒక్క నోటు ఆశ నూరేళ్ల
ఆశలను అణచేస్తుంది, ఒక్క క్షణపు స్వార్థం
జీవితాన్ని అగాధ గర్వం చేస్తుంది!
గ్రహీత ఒకడు... దాత మరొకడు,
సమాజాన్ని పట్టిన శని పురుగులిద్దరూ.
ఒకే గూటి దొంగలై... పెంచిన చెట్టునే,
చెదలై లోలోన తినేస్తారు లోపలి లోపల!
ఇక చాలు... గొంతు ఎత్తాలి ప్రతి
ఒక్కరూ, అడ్డుకట్ట వేయాలి అవినీతి అడవికి
తీవ్రంగా.
కలం పట్టాలి ఇప్పుడే ప్రతి గుండెలోన,
నిబద్ధతను చుక్క చుక్కగా నింపాలి...
నింపాలి! **రాము కోలా దెందుకూరు**
**ఖమ్మం**

# కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-అడ్మిషన్లు ప్రారంభమంటూ నగరంలో ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీలను తొలగించాలి**

**-పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ**

**నంద్యాల ప్రతినిధి. మార్చి 28 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు. శనివారం నాడు సాయిబాబా నగర్ లో ఉన్న పి డి ఎస్ యు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త ఉన్న కార్పొరేట్ విద్యా సంస్థలైన మరియు కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు 2026 -27 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించారని అన్నారు. కార్పొరేట్ సంస్థల వారు బహిరంగంగా కరపత్రాలు, ఫ్లెక్సీలు వేసి అడ్మిషన్ల కొరకు ఎలక్షన్ ప్రచారం రీతిలో కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ది ఢిల్లీ పబ్లిక్ స్కూల్, దిక్రీడో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ ,ఇంటర్నేషనల్ స్కూల్, అని ప్రచారం నిర్వహిస్తూ ఐఐటి ట్రిబుల్ ఐటీ ఫౌండేషన్ లాంటి కోర్సులు ఎల్కేజీ నుండే ప్రారంభిస్తున్నామని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఆర్థికమే ధ్యేయంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సరైనటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించి,చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్ల పేర్లతో పిఆర్ఓ లను ,ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్ ఫీజులతో పాటు,స్పెషల్ ఫీజు,పుస్తకాల ఫీజులని విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉధృతమైన ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్, జిల్లా నాయకులుమధుకిరణ్, బాలాజీ,వినోద్,కిరణ్,నాయక్,రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు



**మర్రిపాడు మార్చి 28నంది పత్రిక :** మర్రిపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించబడుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు మండల విద్యాశాఖాధికారి తిరుపతయ్య తెలియజేశారు.శనివారం జరిగిన జీవశాస్త్రం పరీక్షకు 235 మందికి గాను 233 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలియజేశారు.

## చిన్నస్వామి స్టేడియంలో... తొక్కిసలాట మృతుల స్మారకార్థం ఖాళీ సీట్లు...

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌కు ముందు బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు, గతేడాది ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన 11 మంది అభిమానులకు నివాళు లర్పించారు. ఇరు జట్ల ఆటగాళ్లు, అధికారులు, అభిమానులు ఒక నిమిషం మౌనం పాటించి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గౌరవసూచకంగా ఇరు జట్ల ఆటగాళ్లు నల్ల బ్యాండ్లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు. ఆర్సీబీ ఆటగాళ్లు వార్మప్ సమయంలో '11' నంబర్ ఉన్న జెర్సీలను ధరించి అభిమానుల పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఐపీఎల్ నిర్వాహకులు తమ 'ఎక్స్' ఖాతాలో, "గతేడాది జూన్ 4న ప్రాణాలు కోల్పోయిన 11 మంది ఆర్సీబీ అభిమానులకు నివాళి.

# జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నంద్యాల ప్రతినిధి. మార్చి 28 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు 2,400 రూపాయల ప్రకారం ప్రభుత్వమే రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ను కోరింది. ఈ మేరకు శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి టి. రామ చంద్రుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఏ .సురేష్, జిల్లా నాయకులు జి .శ్రీనివాసరెడ్డి ల ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.రాజశేఖర్, టి. రామ చంద్రుడు లు కలెక్టర్ తో మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో లక్షలాది ఎకరాల్లో మొక్కజొన్న వేసిన రైతాంగం అధిక వర్షాలకు తగ్గిన దిగుబడి వల్ల సకాలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, మధ్య దళారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేయడం మూలంగా తీవ్రంగా నష్టపోయారన్నారు.కనీసం రబీ సీజన్లోనైనా పండించుకుని అప్పుల బాధ నుండి విముక్తి చెందుదామని ఆశతో లక్షన్నర ఎకరాలకు పైగా జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న సాగు చేస్తే, ఎకరాకు 40,000 వరకు పెట్టుబడి పెట్టగా, దిగుబడి మాత్రం ఎకరాకు 30 కింటాల వరకు వచ్చిన , మధ్య దళారులు సిండికేట్ గా ఏర్పడి క్వింటా కేవలం 1600 నుండి 1700 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా జిల్లాల్లో మొక్కజొన్న పంట వేసిన ప్రతి రైతు ఎకరాకు 20 నుండి 25 వేల రూపాయల వరకు నష్టపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మద్దతు ధరల చట్టాలు చేయడం తప్ప ఆచరణలో ఆ చట్టాలను అమలు చేయడం లో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఫలితంగా క్వింటా



2400 రూపాయలకు అమ్ముకోవాల్సిన రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల దయదక్షిణ్యాలపైఆధారపడి పంటలు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా జిల్లా వ్యాప్తంగా రైతాంగం తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయి, వడ్డీ వ్యాపారస్తుల ఒత్తిడీలు తట్టుకోలేక అవమానులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన ప్రభుత్వాలు రైతాంగం వాడే విత్తనాలు, ఎరువులు ,పురుగుల మందులు ధరలు విపరీతంగా పెంచడం తప్ప, తాము ప్రకటించిన మద్దతు ధరల చట్టాలను సకాలంలో అమలు చేయాలనే ఆలోచన, శ్రద్ధ పెట్టడం లేదన్నారు. కావున ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగానే రైకాంగం ఆత్మహత్యలు రోజురోజుకు జిల్లాల్లో పెరిగిపోతున్నవి. కావున జిల్లా కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకుని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నలను ప్రభుత్వమే 2400ప్రకారం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా జిల్లా కలెక్టర్ :స్పందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా రైతు సంఘం నాయకులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉందని, అయినప్పటికీ సమస్యను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు

### జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ

కర్నూలు నంది పత్రిక.......సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు అని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ ఆయన జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు.శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పుట్టపర్తి నారాయణాచార్యుల జన్మదిన వేడుకలలో జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ...పుట్టపర్తి నారాయణాచార్యులు కవిగా, పండితునిగా, అవధానిగా, విమర్శకునిగా, వ్యాఖ్యాతగా, వక్తగా, అనువాదకునిగా, వాగ్గేయకారునిగా అనేక సాహిత్య ప్రక్రియలలో గొప్ప పాత్ర పోషించారు. తెలుగు సాహితీ జగత్తులో ఒక తారాజువ్వలాంటివారు. తెలుగు సాహిత్యం గర్వించదగ్గ మహోన్నత సాహితీ శిఖరం పుట్టపర్తి నారాయణాచార్యులు. అందుకే వారు వ్రాసిన రచన " శివతాండవం " లో పదాలు శివతాండవంలా ఉంటాయని , భావం శివుని సుందర లాస్యంగా ఉంటుందని ఆ కాలంలో అందరూ కొనియాడారని తెలిపారు.హృషికేశ్ లో నారాయణ ఆచార్యులను స్వామి శివానంద సరస్వతి సరస్వతీ పుత్రఅనే బిరుదును ప్రసాదించారు. భారత ప్రభుత్వం వీరిని "పద్మశ్రీ" బిరుదుతో సత్కరించి గౌరవించింది. ఎన్నో విశ్వవిద్యాలయాలు వీరిని గౌరవ డాక్టరేట్ తో సత్కరించాయి అని డిఆర్ఓ తెలియజేశారు.ఈ సందర్భంగా సీఈవో సెట్ కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... పుట్టపర్తి నారాయణాచార్యులు 1914 మార్చి 28 వ తేదీ నాడు అనంతపురం వద్ద గల చియ్యేడు



అనే గ్రామంలో జన్మించారు అని చిన్న తనంలోనే రామాయణ, భాగవత, భారత ఇతిహాసాలను ఆకళింపు చేసుకున్నారు , సంగీతం, భరత నాట్యం నేర్చుకొని నాటకాలలో స్త్రీ పాత్రలు పోషించారు అని 12 సంవత్సరాల వయస్సు లోనే పెనుగొండ లక్ష్మి అనే పద్య కావ్యం రచించారు.15 భాషలను నేర్చుకోవడమే కాకుండా వాటన్నింటిలో పాండిత్యాన్ని పొందారు , బహుభాషా కోవిదుడు, సరస్వతీ పుత్రుడు పుట్టపర్తి నారాయణాచార్యులు. వారు వ్రాసిన "శివ తాండవం" ప్రాఖ్యాతి గాంచింది అని తెలిపారు. ఈ జిల్లా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... తెలుగులో వీరు వ్రాసిన కొన్ని ముఖ్యమైన గ్రంధాలు, పెనుగొండ లక్ష్మి, మేఘదూతం, షాజీ, గాంధీ ప్రస్థానం, క్రాంతి సందేశం మొదలైనవి అని, సంస్కృతంలో వీరు వ్రాసిన "త్యాగ రాజ స్వామి సుప్రభాతం" చాలా ప్రసిద్ధి చెందింది అని, ఆంగ్లంలో "లీవ్ ఇన్ ది విండ్", "ది హీరో" వంటివి ప్రఖ్యాతి చెందినవి. పర్షియన్ భాషలో కూడా వీరికి చక్కని ప్రావీణ్యముంది అని కడపలో శ్రీ రామకృష్ణా హైస్కూల్ లో తెలుగు పండిట్ గా పనిచేసి పదవీ విరమణ పొందారు అని తెలియజేశారు .ఈ సమావేశానికి కలెక్టరేట్ , సెట్ కూర్ , టూరిజం శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై కలెక్టర్ సీరియస్

బండిఆత్మకూరు నంది పత్రిక మార్చి 28: బండి ఆత్మకూరు మండలంలో పారిశుద్ధ పనుల నిర్వహణలో అధికారుల వహిస్తున్న నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నంద్యాల జిల్లాలలోనే ఏ మండలంలో లేనివిధంగా ఒక్క బండి ఆత్మకూరు మండలం నుండే పారిశుధ్యం పనుల విషయంలో అనేక విధాలుగా ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ ఆగ్రహించినట్లుగా తెలుస్తోంది. సోమవారం బండి ఆత్మకూరు మండలంలో తాను పర్యటిస్తానని, ఈలోగా పారిశుధ్య పనుల నిర్వహణలో మార్పు రాకపోతే సంబంధిత అధికారులపై కఠినంగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించినట్లుగా తాజా సమాచారం. ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతాలలో పారిశు ధ్య కార్యక్రమానికి గ్రహణం పట్టింది. పంచాయతీ కార్యదర్శుల అలసత్వం కారణంగా హరితరాయబారులు ఈ విషయంలో నిర్లక్షముగా వ్యవహరిస్తున్నారు.బండిఆత్మకూరు మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో ఎక్కడ చూసిన చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి.తడి చెత్త,పొడిచెత్త వేరు వేరు చేసి డంపింగ్ యార్డులకు తరలించాలన్న విషయాన్ని హరిత రాయబారులు పూర్తిగా విస్మరిస్తున్నారు. ఈ విషయాన్ని పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.బండిఆత్మకూరు మండలంలో,బి కోడూరు,పరమటూరు,సోమయాజులపల్లె, నారాయణాపురం గ్రామాలు మినహాయించి,బండిఆత్మకూరు పార్నపల్లె, ఈర్నపాడు, కడమలకాలువ, సింగవరం,సంతజూటూరు,పెద్దదేవలాపురం,భోజనము,కాకనూరు,ఎర్రగుంట్ల,లింగాపురం.,గాలిచేన్నయ్య పాలెం గ్రామాలలో లక్షలు ఖర్చు చేసి జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద డంపింగ్ యార్డ్ షెడ్లను నిర్మించారు.ఈర్నపాడులో డంపింగ్ షెడ్డు గ్రామంలో దిష్టి బొమ్మలా దర్శనమిస్తూ ఉంది.మరి కొన్ని గ్రామాలలో షెడ్లు నిరూపయోగంగా ఉన్నాయి.పొడిచెత్తను,తడి చెత్త ను వేరుచేసి డంపింగ్ యార్డులకు తరలించాల్సిన హరిత రాయబారులు ఎక్కడంటే అక్కడా ఉరిబయట పడవేస్తున్నారు. గ్రామాలలో చెత్త ను సేకరించిన పిదప సైకిళ్లను ఊరి బయట పడవేసి పోతున్నారు.

ఇక డ్రైనేజి కాలువలలో పేరుకొని పోయిన పూడికను ఎత్తి వేసే విషయంలో నిర్లక్ష ధోరణిని ప్రదర్శిస్తున్నారు.పండుగలకు,పబ్బాలకు సైతం పూడికను తొలగించడంలేదు. పుష్కరానికోసారి అన్నట్లు గా కోళ్ళు గెలికినట్లు కాలువలలో పూడికలెత్తుతూ ఉన్నారని మండల ప్రజలు ఘాటుగా నే విమర్శలు గుప్పిస్తున్నారు. ఎవరైనా పారిశుధ్యం పనులపై ఫిర్యాదు చేస్తే చర్యలు మాత్రం శూన్యం. మొన్నటికి మొన్న ఉగాది రంజాన్ లాంటి పెద్ద పండుగలు వస్తే డ్రైనేజీలలో పూడిక పనులను చేపట్టకుండా బ్లీచింగ్ పౌడర్ మాత్రం చల్లి అధికారులు చేతులు దులుపుకున్నారు. రెండు రోజుల క్రితం బండి ఆత్మకూరులో ప్రక్టైనరు తెప్పించి ఒక ప్రాంతంలోనే పూడిక తీసి కార్యక్రమాన్ని మమ అనిపించారు.

# ఎస్సీల సంక్షేమమే లక్ష్యం ప్రజా వినతులకు స్పందించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం.



### అధికారుల ఆత్మీయ స్వాగతం త్వరిత పరిష్కారాలకు హామీ

కర్నూలు, నంది పత్రిక.... ఎస్సీల సంక్షేమమే లక్ష్యం మని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం పేర్కొన్నారు.శనివారం కర్నూలు పర్యటనలో భాగంగా స్థానిక రాష్ట్ర అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్సి కమిషన్ మెంబర్ మేకల బిక్షం వెచ్చేసి అనంతరం ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా.. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కమిషన్ సభ్యునికి వివరించారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు సంబంధించిన భూసంబంధిత సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, విద్య, ఉపాధి వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మేకల బిక్షం , వాటిని సానుకూలంగా పరిశీలించి వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాబోయే పది రోజులలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని శాఖలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్సీల సంక్షేమానికి సంబంధించిన పథకాల అమలు స్థితి, సమస్యలు, పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరియు కమిషన్ సమన్వయంతో పని చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇది పనిచేసే ప్రభుత్వం, పని చేసే కమిషన్ అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి మద్దిలేటి, తాసిల్దార్ ఆంజనేయులు, వివిధ నాయకులు పాల్గొన్నారు.



## పోరుమామిళ్లలో గుడ్ ఫ్రైడే సిలువ మార్గం వైభవం కొండ మరమ్మతులకు చెరుకూరి రవి రూ.20,000 విరాళం





పోరుమామిళ్ల, మార్చి 28 (నంది పత్రిక ):వైఎస్సార్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్లలో గుడ్ ఫ్రైడే సందర్భంగా నిర్వహించే సిలువ మార్గం కార్యక్రమం ఈసారి కూడా భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతోంది. దాదాపు 30 సంవత్సరాలుగా ఆర్‌సిఎం చర్చి నుండి గిరీనగర్ కొండపై ఉన్న సిలువ వరకు సాగే ఈ సిలువ మార్గం కార్యక్రమం నాటకీయంగా, భక్తి పరవశంతో నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తోంది.ప్రతి సంవత్సరం జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 1200 నుంచి 1600 మంది వరకు క్రైస్తవ భక్తులు పాల్గొని ప్రార్థనలు చేస్తారు. ఈ తరం వారికి యేసు క్రీస్తు సిలువ యాత్రను కళ్లకు కట్టినట్టుగా చూపించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమానికి ప్రారంభం నుంచి ఇప్పటివరకు రథసారధిగా రిటైర్డ్ హెచ్‌ఎం నారిపోగు సింహారాయలు సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం సిలువ మార్గం ఉన్న కొండపై మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో బద్వేల్ టిడిపి యువనేత చెరుకూరి రవి తన ఉదారతను చాటుకున్నారు. పనుల కోసం రూ.20,000 విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా చెరుకూరి రవి మాట్లాడుతూ, కుల మత భేదాలు లేకుండా అందరూ ఐక్యంగా జీవించాలని, ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు సాగాలని అన్నారు. అలాగే బద్వేల్ నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం స్థానికంగా భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ ప్రతి ఏడాది విశేషంగా కొనసాగుతోంది.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### మంత్రాలయం నియోజకవర్గంలో రెండువ సారి జాబ్ మేళా

### టీడీపీ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి

మంత్రాలయం , న్యూస్ :- యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు యంపియూపి పాఠశాలలో అధికారులు నిర్వహించిన జాబ్ మేళా




కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు అందించడం ప్రధాన లక్ష్యమని , యువత భవిష్యత్తు కోసం మంత్రి నారా లోకేష్ రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తున్నారన్నారు. మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి కూడా అదే దిశగా నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. టీడీపీ ఇన్చార్జ్ చొరవతో మంత్రాలయం నియోజకవర్గంలో రెండవ సారి జాబ్ మేళా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జాబ్ మేళాకు యువత హాజరై ఉద్యోగ అవకాశాలను వినియోగించుకున్నారు.ఈ జాబ్ మేళా లో 17 కంపెనీల అధికారులతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాధవరం పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్ , నియోజకవర్గ ఉపాధి కల్పన అధికారి సుధాకర్ ,జిల్లా ఉపాధి కల్పన అధికారి సాయి తేజ్ వివిధ కంపెనీల అధికారులు పాల్గొన్నారు .

# ప్రజల భారం తగ్గించేందుకు ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు బద్వేల్ ఏఎంసీ చైర్మన్

### - నారిశెట్టి సుప్రజ

బద్వేల్, మార్చి 28 (నంది పత్రిక): దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం వల్ల ఇంధన ధరలు పెరగకుండా ఉండేందుకు ప్రధాని నరేంద్ర మోడీ



నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడం ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యగా ఆమె పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అస్థిరత కొనసాగుతున్న వేళ, భారతదేశ ప్రజలపై అదనపు భారం పడకుండా నిరంతరం దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆమె అన్నారు. ముఖ్యంగా రైతాంగం, సాధారణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టి, నాయకత్వ పటిమ దేశానికి శ్రీరామ రక్షలాంటిదని ఆమె కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వానికి ప్రజలు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు.

# "కర్నూల్ బి. క్యాంపు నందు గల మన వృద్ధుల శరణాలయాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి"

కర్నూలు నంది పత్రిక.... జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, శనివారం బి. క్యాంపు నందు గల మన వృద్ధుల శరణాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు.అక్కడి వారిని అడిగి వారికీ అందించే భోజన వసతి సదుపాయలను గురించి తెలుసు కొని సంతృప్తి వక్తం చేసారు. వృద్ధులకు నిరాశ్రయులకు ఏవైనా సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేస్తే వారి చట్ట పరమైన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఆశ్రమ నిర్వాహకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొనారు.



# జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి





## రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు వైద్య శిబిరాలు

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక.....**సమాజానికి సమాచారాన్ని చేరవేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సూచించారు. శనివారం కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సమాచార శాఖ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన జర్నలిస్టుల మెడికల్ క్యాంప్ ను కలెక్టర్ సందర్శించారు. మెడికల్ క్యాంప్ లో జర్నలిస్టుల కు వైద్య పరీక్షల్లో భాగంగా రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయి (షుగర్), ఈసీజీ, 2డీ ఎకో, సీరం క్రియాటినిన్ వంటి ముఖ్యమైన పరీక్షలను నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. నిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులకు ఆరోగ్య పరీక్షలు అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రభుత్వం నిర్వహించే మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, కిమ్స్ వైద్యులు డా.ఎస్.భాను, డా.మహమ్మద్ నిహాల్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ లు, కె.ఎం.బాషా, ఆనంద్ కుమార్, పెద్ద సంఖ్యలో జర్నలిస్టు లు పాల్గొన్నారు.

## రేపు జిల్లా కేంద్రంలో జరిగే పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మార్చి 28(నంది పత్రిక):-** రేపు (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు ఉదయం టిడ్కో గృహాల ప్రారంభోత్సవం, మధ్యాహ్నం పి-4 కార్యక్రమం నిర్వహణ ఉండటంతో పీజీఆర్ఎస్‌ను రద్దు చేయాల్సి వచ్చినట్లు ఆమె వెల్లడించారు. అయితే, డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ పట్టణాలు, మండల తహసీల్దార్ కార్యాలయాలలో పీజీఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను సంబంధిత కార్యాలయాల్లో ప్రత్యక్షంగా సమర్పించవచ్చని, లేదా ఆన్లైన్‌లో కూడా వినతులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి అనవసరంగా నంద్యాల జిల్లా కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## "హిట్ అండ్ రన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశము



**కర్నూలు నంది పత్రిక...** సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు బి. లీలా వెంకట శేషాద్రి న్యాయ సేవా సదన్ నందు "హిట్ అండ్ రన్ కేసులపై శనివారం డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్" నిర్వహించడం జరిగినది. కర్నూలు, మరియు నంద్యాల జిల్లాల్లోని హిట్ అండ్ రన్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల వేగవంతమైన ప్రక్రియకు సంబంధించి జిల్లాస్థాయి కమిటీలతో సమన్వయం చేసుకొని హిట్ అండ్ రన్ కేసుల క్లైముల వేగవంతమైన ప్రక్రియ కోసం మరియు జనరల్ ఇన్సూరెన్స్‌కు క్లైములను సమర్పించడం కోసం రెవిన్యూ, పోలీస్ మరియు బీమా కంపెనీలతో సమన్వయం చేసుకోవాలని అలాగే హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు లేదా వారిపై ఆధారపడిన వారికి అర్హత ప్రకారం పరిహారం చెల్లింపు జరిగేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్స్, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్, డిటి ఆర్ బి అధికారులు, డి ఎం అండ్ హెచ్ ఓ అధికారులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.



## బత్తలూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 28 నంది పత్రిక** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు ఆళ్లగడ్డ మండలం బత్తలూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటదాసు ఆధ్వర్యంలో, ఎంపీడీవో నూర్జహాన్ మండల ఉప మండల అభివృద్ధి అధికారి సరళమ్మ మండల స్థాయి అధికారులందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా బత్తలూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయం నందు జీరో వేస్ట్ గురించి వివరించారు. ఇంకుడు గుంతలు నిర్వహణ చేపట్టి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సహజ ఎరువుల తయారు చేయాలని సూచించారు. సహజ ఎరువుల ద్వారా మొక్కలు పెంపకం చేపట్టి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.



## పన్ను చెల్లింపు కౌంటర్ల పని వేళలు పొడిగింపు

### ఉదయం 7 నుంచి రాత్రి 8 వరకు కౌంటర్లు

### ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక....** ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేసి, పన్నుదారులకు అనేక వెసులుబాటులు కల్పించడంపై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, పన్నుదారుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పన్ను వసూళ్ల కేంద్రాల పని వేళలను ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కౌంటర్ల వద్దకు వచ్చే ప్రజలు పన్ను చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం అధికారులను షిఫ్ట్‌ల వారీగా విధుల్లో నియమించారు. ఆస్తి పన్నుపై అమలులో ఉన్న 50 శాతం వడ్డీ రాయితీని పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. పొడిగించిన పని వేళలు వెంకటరమణ కాలనీ నగరపాలక కార్యాలయం పన్ను వసూలు కేంద్రంతో పాటు దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయాలు, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయాలు, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్‌ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అమల్లో ఉంటాయని కమిషనర్ తెలిపారు.

## తిరుమల గిరి ఫేస్ - 6' అనధికార లేఅవుట్

### ప్లాట్లు కొని మోసపోవద్దని కమిషనర్ సూచన



**కర్నూలు నంది పత్రిక....** నగరంలోని లక్ష్మీపురం గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 696 (పి) నందు'తిరుమల గిరి ఫేస్ - 6' పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్ అనధికారమని, అందులో ప్లాట్లు కొని మోసపోవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్‌ఆర్‌యస్ - 2020 పథకం ద్వారా సైతం రియల్ ఎస్టేట్ యజమానులు దరఖాస్తు చేసుకోలేదని, కాబట్టి అందులో రహదారులు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పించడం జరగదని స్పష్టం చేశారు. కావున నగర ప్రజలు గమనించి, అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయరాదని కమిషనర్ సూచించారు.

## వేలం పాటలో రికార్డు స్థాయిలో పెరిగిన ఆదాయం



**శిరివెళ్ల: - (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధి లోనిఎర్రగుంట గ్రామం. మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ వేలంపాటలో శనివారం రికార్డు స్థాయిలో ఆదాయం పెరిగిందని గ్రామ సర్పంచ్ సత్తార్ ప్రతాపరెడ్డి, అధ్యక్షతన శనివారం నిర్వహించిన వేలంపాటలకు డి ఎల్ పి ఓ రాంబాబు, ఈ ఓపి ఆర్ డి శ్రీనివాసులు శర్మ, అధ్యక్షతన హాజరై తెలిపారు. సంత మార్కెట్, కళేబరాలకు, దిన మార్కెట్ కు మొత్తం కలిపి రూ.19,35000 రూపాయలు రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం అధికంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా సిరివెళ్ల పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమతం జయరామిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డి, పాతదారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

## పశుసంపదతో కుటుంబ ఆర్థికాభివృద్ధి సాధ్యం

### బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ




**కలసపాడు, మార్చి 28( నంది పత్రిక):**గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అండగా నిలుస్తూ పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశుసంపదను అభివృద్ధి చేసుకోవడం ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు. పశువులలో ముఖ్యంగా గర్భకోశ సంబంధిత వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య చికిత్స చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తిస్తే పశువుల ప్రాణాలను కాపాడటమే కాకుండా పాల దిగుబడి పెరిగి రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని ఆమె వివరించారు. శిబిరంలో పాల్గొన్న పశువులకు నిపుణులైన ఏ.డి చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి ఉచిత వైద్య సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, పశుపోషణలో శాస్త్రీయ పద్ధతులు పాటించి మంచి లాభాలు పొందాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు, ఏఎంసీ డైరెక్టర్ సెత్తెం ప్రతాప్, కలసపాడు మండల టీడీపీ నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"




**కర్నూలు నంది పత్రిక...**రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నేడు స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నెల కార్యక్రమం ప్రధాన థీమ్ అయిన జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్ పై ప్రత్యేక దృష్టి సారించి, భారీ అవగాహన ర్యాలీ మరియు ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని క్యాజువల్టీ విభాగం నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ గైనెక్ వార్డు వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు బ్యానర్లు ప్రదర్శిస్తూ, "మన చెత్త - మన బాధ్యత" అనే నినాదాలతో రోగులు మరియు వారి సహాయకుల్లో చైతన్యం నింపారు. ర్యాలీ అనంతరం, గైనెక్ వార్డు ప్రాంగణంలో అధికారులు మరియు నర్సింగ్ విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి పరిసరాలను పచ్చదనంతో నింపి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో ఈ ప్లాంటేషన్ చేపట్టారు. ఎమర్జెన్సీ వార్డు ముందు, తడి చెత్త, పొడి చెత్త మరియు ప్రమాదకరమైన బయో-మెడికల్ వ్యర్థాలను వేర్వేరు రంగుల డబ్బాల్లో వేయడం యొక్క ఆవశ్యకతను నర్సింగ్ విద్యార్థులతో పాటు శానిటేషన్ సిబ్బంది మరియు ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా లక్ష్మీ భాయి డా పద్మజ, డిప్యూటీ డా పద్మజ , అడ్మినిస్ట్రేషన్ అధికారులు సింధు సుబ్రహ్మణ్యం, డా వెంకట రమణ, డా శివ బాల, డా కిరణ్ కుమార్, డా సునీల్ ప్రశాంత్ తో పాటు నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయి, అలాగే నర్సింగ్ విద్యార్థినిలు మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




## జాతీయస్థాయి నీట్ లో 33 వ ర్యాంక్ సాధించిన ఆళ్లగడ్డ యువ వైద్యురాలు...



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 28 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని సి.పి తిమ్మారెడ్డి వీధికి చెందిన డాక్టర్ రాజేష్ రెడ్డి సతీమణి డాక్టర్ శ్రీదేవి 2026 సంవత్సరానికి గాను నీట్ జాతీయ స్థాయి సూపర్ స్పెషలిటీ గైనిక్ విభాగం లో 33 వ ర్యాంక్ సాధించి ఆళ్లగడ్డ కే గర్వకారణంగా నిలిచారు. తమిళనాడు వేలూరు లోని సీఎం సి కళాశాలలో గైనిక్ ఆంకాలజీ విభాగం లో ఆమె సీట్ సాధించినట్లు ఆళ్లగడ్డ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం యు) ప్రెసిడెంట్ డాక్టర్ సి.రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికే గర్వకారంగా నిలిచిన డా .శ్రీదేవి ని డాక్టర్స్ అసోసియేషన్ అభినందించింది.

# గ్యాస్ కష్టాలు తీరేదెన్నడో....







## వంటగ్యాస్ సరఫరాలో అంతరాయం ఖాళీ సిలిండర్లతో క్యూ కట్టిన వినియోగదారులు బుక్ చేసిన వారిలో సగం మందికి అందిన సిలిండర్లు

**జూపాడుబంగ్లా: మార్చి: 28: (నంది పత్రిక)** మండల కేంద్రంలోని ఖాళీ సిలిండర్లతో క్యూ కట్టిన వినియోగదారులు వేసవిలో కుళాయిల ముందు బిందెలు పేట్టినట్లుగా అమెరికన్ ఇరాన్ ప్రభావం వల్ల గ్యాస్ బండ్ల ముందు గ్యాస్ సిలిండర్లు క్యూ కట్టాయి. ప్రజలకు గ్యాస్ కష్టాలు తప్పడం లేదు. శనివారం జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ప్రజలు ఖాళీ సిలిండర్లతో బారులు తీరిన దృశ్యం కనబడుతుంది. గ్యాస్ సిలిండర్ కోసం చిన్న పిల్లలను సైతం పెట్టుకుని ఎర్రటి ఎండలో వినియోగదారులు నిరీక్షించారు. గతంలో గ్యాస్ బాయోలు సిలిండర్లను అడిగిన వెంటనే ఇచ్చేవారు. ఇప్పుడు యుద్ధం ప్రభావం కారణంగా సరఫరా లో కోత విధిస్తున్నారు. యుద్ధానికి ముందు బుక్ చేసుకున్న రెండు మూడు రోజుల్లో గ్యాస్ సిలిండర్ ఇంటికి వచ్చేది. కానీ ప్రస్తుతం పరిస్థితులు కనిపించడం లేదు. బుక్ చేసుకుని రోజులు గడుస్తున్నా సిలిండర్ ఇవ్వకపోవడంతో గ్యాస్ ఆటోల వద్ద క్యూ పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం వినియోగదారులు చాలా ఏళ్లుగా వంటకు పూర్తిగా గ్యాస్ సిలిండర్లపైనే ఆధారపడ్డారు. వారికి గృహ వినియోగదారులకు దాదాపు నెలకు గ్యాస్ సిలిండర్ అవసరం అవుతుంది. గ్యాస్ అయిపోయిన వెంటనే సిలిండర్ దొరక వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ సిలిండర్ కోసం ప్రజలు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**కట్టెల పొయ్యే దిక్కు?** గ్యాస్ సిలిండర్ సక్రమంగా సరఫరా జరగకపోవడంతో కట్టెల పొయ్యే దిక్కని పలువురు మహిళలు చెబుతున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న పది రోజులకు కానీ సిలిండర్ ఇంటికి రాకపోవడంతో వారు ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు ధరలు పెరగడం మరోవైపు బుక్ చేసుకున్న సిలిండర్ సమయానికి ఇంటికి రాకపోవడంతో ఇప్పటికే కొందరు మహిళలు కట్టెల పొయ్యి మీదే వంట చేస్తున్నారు. భవిష్యత్తులో గ్యాస్ కోసం తిప్పలు తప్పేలా లేవు.



# 'మూడు ముక్కలాట' పేరుతో రాజధానిని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ...



**కర్నూలు నంది పత్రిక...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నేడు చారిత్రాత్మక తీర్మానం చేయడం పైన హర్షం వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత మనకు గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయని అటువంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునివ్వగానే, రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతి రైతులు ఏకంగా 34 వేల ఎకరాలను త్యాగం చేశారని అయితే, గత పాలకులు 'మూడు ముక్కలాట' పేరుతో రాజధానిని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రైతుల అసమాన త్యాగంతో నిర్మితమవుతున్న అమరావతిని శాశ్వత రాజధానిగా స్థిరపరుస్తూ ప్రవేశపెట్టిన ఈ చారిత్రక తీర్మానానికి "గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసం వలన అమరావతి అభివృద్ధికి దూరం అయినది అని అలాగే వైసీపీ పాలకుల రాజకీయ స్వార్థం కోసం మూడు రాజధానులు అని ప్రజల యొక్క మనోభావాలతో వైసీపీ ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుకున్నది అని తెలియజేసినారు. ఎన్డీఏ ప్రభుత్వంలో శాశ్వత రాజధానిగా అమరావతి పై చట్టబద్ధత కల్పించాలని నేడు అసెంబ్లీ లో తీర్మానం చేయడం పైన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ...

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మన లక్ష్యం

## నెరవాడ టిడిపి లీడర్ జాఫర్



**కల్లూరు నంది పత్రిక.....** పాణ్యం నియోజకవర్గంలోని నేరవాడ గ్రామంలో స్వచ్ఛ - ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం టిడిపి లీడర్ జాఫర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంతే కాకుండా మన చుట్టూ ఉన్నటువంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. తదనంతరం ప్లాస్టిక్ నివారణ పై ఆయన ప్రజలకు తగిన సూచనలు తెలియజేశారు. ఈ ఎంపీడీవో శేషాచలారెడ్డి పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి , జీవన్ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ , గ్రామ టిడిపి నాయకులు మద్దిలేటి,తిరుమలేష్,మద్దిలేటి , చిన్న మిన్నెల, ప్రజలు పాల్గొన్నారు.

# "డ్రగ్స్ వద్దు బ్రో" అనే పోస్టర్లు ఆవిష్కరణ చేసిన....

# ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్



**కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న... ఈగల్ ఐజి .**

**డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.**

**డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయండి.**

**చట్టం 101 మంది పై అమలు చేసి జైల్లో పెట్టాం.**

**.. 200 మంది పై చర్యలకు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.**

**రాష్ట్రంలో 849 హాట్ స్పాట్స్ గుర్తించాం.**

**ఆపరేషన్ వజ్రప్రహార్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ ద్వారా గంజాయి, డ్రగ్స్ ను పూర్తిగా అరికట్టేందుకు గట్టి చర్యలు చేపట్టాం.**

**కర్నూలు నంది పత్రిక.....** డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ ఐజి శ్రీ ఆకే రవికృష్ణ ఐపియస్ పిలుపునిచ్చారు. శనివారం కర్నూల్ , జి. పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ ఐజి ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం లో విద్యార్థులకు అవగాహన చేశారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మీడియాతో మాట్లాడారు ... కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. 70 లక్షల మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం చేరువ అయ్యేలా సంకల్పంతో అవగాహన కల్పిస్తున్నామన్నారు.డ్రగ్స్ వద్దు బ్రో అని , దేశ భద్రత గురించి , దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి కూడా డ్రగ్స్ ముట్టుకోకూడదని అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు, ఈగల్ పోలీసులు కలిసి ఇంపాక్ట్ ఆపరేషన్ , ఆపరేషన్ చైతన్యం ద్వారా గంజాయి సాగు ను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ లో ... భాగంగా విద్యాసంస్థలు, పాఠశాలల పరిసర ప్రాంతాలలో పొగాకు రహిత ప్రాంతాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ఈగల్ సైన్స్ , ఆపరేషన్ గరుడలో భాగంగా ఒరిస్సా నుండి వచ్చే గంజాయి అక్రమ రవాణా ను పూర్తిగా అరికట్టేందుకు గట్టిగా కృషి చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా రాష్ట్రంలోని గత 12 సంవత్సరాల డేటా తో ప్రత్యేకంగా నార్కోటిక్ అఫెండర్స్ ట్రైనింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 849 హాట్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందన్నారు.డ్రోన్ సర్వేలేయన్స్ , విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు, కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు ఏర్పాటు చేశామన్నారు.చట్టం ద్వారా డ్రగ్స్ అక్రమ రవాణాలో పాల్గొనే బ్లేడ్ బ్యాచ్ నేరస్తులను ఒక సంవత్సరం పాటు జైలులో నిర్బంధించడానికి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయన్నారు. ఈ ా ం చట్టం క్రింద 101 మందిని జైల్లో పెట్టడం జరిగిందన్నారు. ఇంకా 200 మంది పై చర్యల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. అవి కూడా ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయన్నారు. ఈ డ్రగ్స్ పెడ్లర్స్ కు గట్టి



హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. వీరి పై కూడా ా ం చట్టం ను ప్రయోగిస్తామన్నారు.డ్రగ్స్ పెడ్లర్స్ డ్రగ్స్ వ్యాపారాలకు ముగింపు పలకాలని, జన జీవన స్రవంతి లో ఉండాలని, ఎట్టి పరిస్థితులలో వాటి జోలికి వెళ్ళకూడదని, వారి ఆస్తులను జప్తు చేయడానికి చీణూా ాజు విస్తృతంగా ఉపయోగిస్తామన్నారు. ఎక్కడైనా మీ ప్రాంతం , పాఠశాల, కళాశాల తదితర ప్రాంతాలలో గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, గురించి తెలిస్తే ఆ సమాచారంను ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు విద్యార్థులు అందించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ పోస్టర్స్ ఆవిష్కణలో "డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది", "బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు ", "డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్థులు " అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు.విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే డ్రగ్స్, గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు, డ్రగ్స్ ఎడి హరి హర తేజ, పుల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ వీర భద్ర రెడ్డి, కళాశాల హెచ్ ఓ డి డిన్ దేవకి , కర్నూలు తాలుకా సిఐ తేజమూర్తి, ఈగల్ టీం పోలీసు అధికారులు సిఐ ప్రసాద్, ఎస్సై సుజన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల్లో కూలీల ప్రాణాలు బలి

# కార్మికుల భద్రతపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి

## అసంఘటిత & భవన నిర్మాణ కార్మిక శక్తి పోరాట యూనియన్ అధ్యక్షుడు కె. ఓబులేసు



**మైదుకూరు , మార్చి 28(నంది పత్రిక ):**ఇటీవలి కాలంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో రోజువారీ కూలీలు, వలస కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అసంఘటిత మరియు భవన నిర్మాణ కార్మిక శక్తి పోరాట యూనియన్ అధ్యక్షుడు కె. ఓబులేసు తెలిపారు. జీవనోపాధి కోసం బస్సులు, లారీలు, ఆటోలు, ట్రాక్టర్లు వంటి వాహనాల్లో ప్రయాణించే కూలీలు ప్రతి రోజూ ప్రాణాలను పణంగా పెట్టి పనులకు వెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు.పేదరికం కారణంగా తప్పనిసరిగా ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని, ఎప్పుడు ఏ రూపంలో ప్రమాదం సంభవిస్తుందో తెలియని భయంతో కార్మికులు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సందర్భాల్లో ప్రమాదాలు సంభవించి కూలీల ప్రాణాలు కాలి బూడిదవుతున్న దృశ్యాలు మన కళ్లముందే జరుగుతున్నాయని ఆయన అన్నారు.అసంఘటిత రంగ కార్మికులు, వలస కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, వారి సమస్యలపై తగిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. కూలీల కుటుంబాలకు రక్షణ, భద్రతా సదుపాయాలు కల్పించడం, వారి పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందించడం అత్యవసరమని సూచించారు. రాజకీయ నాయకులు రోజువారీ కూలీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్మికుల పిల్లల భవిష్యత్తు కోసం సరైన దిశలో చర్యలు తీసుకుంటేనే సమాజానికి మంచి దారి ఏర్పడుతుందని తెలిపారు.చివరిగా, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి, రహదారి భద్రతను మెరుగుపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లక్కందిన్నె గ్రామంలో భయాందోళనలు ప్రభుత్వ భూములపై అనుమానాస్పద నమోదు, అక్రమ సర్వే ప్రయత్నంపై తీవ్ర ఆందోళన

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు నగరంలో ప్రెస్ నోట్ విడుదల చేస్తూ, గ్రామ ప్రజలు సమాచారం ఇవ్వగా ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువస్తూ పత్రిక ప్రకటన చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షుడు మరియు సొంత గ్రామ వాసిగా వి.వి.నాయుడు మాట్లాడుతూ, లక్కందిన్నె గ్రామంలో జరుగుతున్న పరిణామాలు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.దేవనకొండ మండలం, లక్కందిన్నె గ్రామానికి చెందిన పాలకుర్తి రెవెన్యూ పరిధిలోని సర్వే నం.130కు సంబంధించిన భూమి ప్రస్తుతం రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నప్పటికీ, ఆ భూమిపై యాజమాన్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో సర్వే నిర్వహించేందుకు ప్రయత్నించడం అనుమానాస్పదంగా మారిందని తెలిపారు.ఆ భూమి దశాబ్దాలుగా ఎటువంటి సాగులో లేకుండా భీడుగా ఉండడంతో, స్థానికంగా గ్రామ ప్రజలు దానిని ప్రభుత్వ భూమిగా భావిస్తూ వచ్చారని చెప్పారు. ఇదే సమయంలో పలు వ్యక్తులు ఆ భూమిపై హక్కులు ఉన్నట్లు చెప్పడం వల్ల యాజమాన్యంపై స్పష్టత లేకుండా పరిస్థితి వివాదాస్పదంగా మారిందని వివరించారు.ప్రస్తుతం ఆన్లైన్ అడంగల్ రికార్డుల్లో ఈ భూమి కె. సురేంద్ర మురళి మోహన్ రావు అనే వ్యక్తి పేరుతో నమోదు చేయబడినట్లు గమనించబడిందని, ఆ వ్యక్తి ఆస్పరి మండలానికి చెందినవారని సమాచారం ఉన్నప్పటికీ, ఆయనకు లేదా ఆయన పూర్వీకులకు ఈ భూమిపై ఎటువంటి సాగు చరిత్ర లేదా వాస్తవ స్వాధీనం లేనట్లు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ రికార్డు నమోదు ఎలా జరిగిందో అనేది పూర్తిగా అనుమానాస్పదమని అన్నారు.అలాగే, తెర్నేకల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం.342లో సుమారు 11.47 ఎకరాలు మణి మాదురి ఏ పుష్పావతి పేరుతో నమోదు చేయబడినట్లు సమాచారం ఉందని, ఇలాంటి నమోదులు మరెన్నో ఉన్నాయని గ్రామ ప్రజలు తెలియజేశారని చెప్పారు. ఈ భూములన్నింటిపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.గతంలో కరణం వృత్తి నిర్వహించిన కొంతమంది వ్యక్తుల బంధువులు, ఆ అధికారాన్ని దుర్వినియోగం చేసుకొని ప్రభుత్వ భూములను తమ పేర్లకు నమోదు చేసుకున్న అవకాశం ఉందని గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పాలకుర్తి ప్రాంతంలో కొంత భూమిని ఇప్పటికే విక్రయించినట్లు, ఇంకా కొన్ని భూములు మిగిలి ఉన్నట్లు సమాచారం ఉండి, ఆ భూములన్నింటిపై కూడా విచారణ జరపాల్సిన అవసరం ఉందని అన్నారు.ఇదే సమయంలో, మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన బాల నాగిరెడ్డి గారి అనుచరులు, అలాగే ఆయన అన్న కుమారుడు ప్రదీప్ రెడ్డి పంపించారని సుమారు 50 మంది వ్యక్తులు గ్రామానికి వచ్చి భయాందోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో గుంపులుగా తిరగడం, మద్యం సేవించడం, ట్రాక్టర్లతో భూమిని దున్నించడం, గ్రామ ప్రజలను బెదిరించడం వంటి చర్యలు తీవ్రంగా ఖండనీయమని అన్నారు.గ్రామ ప్రజలు సర్వే నోటీసులు అందుకున్న వెంటనే చట్టబద్ధంగా అభ్యంతర పత్రాలు సమర్పించినప్పటికీ, వాటిపై విచారణ జరపకుండా సర్వేకు ప్రయత్నించడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు.అధికారులు ఉన్నారు, చట్టాలు ఉన్నాయి. వాటి ప్రకారం నిజానిజాలు తేల్చాలి. కానీ గుంపులతో గ్రామాల్లోకి వచ్చి భయాందోళనలు సృష్టించడం పూర్తిగా రౌడీయిజం. ఇది తక్షణమే ఆపాల్సిన పరిస్థితి ఉంది" అని అన్నారు, మా నియోజకవర్గం కాదు, మా మండలం కాదు, మా గ్రామం కాని వ్యక్తులు ఈ భూమికోసం దౌర్జన్యం చేయడం సరికాదన్నారు. గ్రామ ప్రజల తరఫున బోయ కృష్ణయ్య, యల్లప్ప వంటి పక్క భూముల రైతులు కూడా తమ అభ్యంతరాలను చట్టబద్ధంగా సమర్పించినట్లు తెలిపారు.చివరగా ఆయన ప్రభుత్వం మరియు జిల్లా పరిపాలనను కోరుతూ, సంబంధిత భూములపై తక్షణమే, యాజమాన్యంపై సమగ్ర విచారణ జరపాలని, అనుమానాస్పద రికార్డులను పరిశీలించాలని, గ్రామంలో భయాందోళనలు సృష్టించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే ఈ భూములు ప్రభుత్వం అయితే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకి పంచాలని కోరారు.



# ఎర్రగుంటపల్లిలో ముగిసిన ఎడ్ల బండ్ల పోటీలు



**నందిపత్రిక -ప్యాపిలి** ఎర్రగుంట పల్లి గ్రామంలో నిర్వహించిన ఎడ్ల బండ్ల పరుగు పోటీలు అత్యంత ఉత్సాహంగా, ఉత్కంఠభరితంగా ముగిశాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మేలు రకం ఎడ్లు ఈ పోటీల్లో తమ సత్తా చాటాయి. పోటీల అనంతరం విజేతలకు దాతల సహకారంతో నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

**పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన జట్లు** మొదటి బహుమతి జోన్నగిరి మస్తాన్ జట్టు కైవసం చేసుకోగా ఈ బహుమతిని పి. రజనీ కాంత్ రెడ్డి,రెండవ బహుమతి గోవిందవాడ జట్టు సాధించింది. దీనిని మనోహర్ రెడ్డి & భరత్,మూడవ బహుమతి పెంగన్నపల్లి జట్టు గెలుచుకుంది. ఈ బహుమతిని శివ కుమార్ రెడ్డి,నాల్గవ బహుమతి గోవిందవాడ మరియు కోల్లకుంట్ల జట్లు సంయుక్తంగా సాధించాయి. దీనిని బి. నారాయణ రెడ్డి,ఐదవ బహుమతి లింగదార జట్టు సొంతం చేసుకుంది. ఈ బహుమతిని అలారి లక్ష్మన్న (బ్రదర్స్) అందజేశారు. గ్రామీణ సంస్కృతిని, క్రీడలను ప్రతిబింబించేలా సాగిన ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన దాతలకు మరియు పాల్గొన్న రైతన్నలకు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

# నంద్యాలలో హజ్ యాత్రికుల రెండో విడత శిక్షణ తరగతులు ప్రారంభం





## ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ యాత్రికులకు దిశానిర్దేశం చేసిన ముఫ్తీ షాజహాన్, డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 28 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు 2026-2027 సంవత్సరానికి గాను హజ్ యాత్రకు ఎంపికైన భక్తుల కోసం రెండవ విడత శిక్షణ తరగతులను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణను ప్రారంభించారు. శిక్షణ తరగతుల్లో భాగంగా ముఫ్తీ షాజహాన్ హజ్ యాత్రికులకు వస్త్రధారణ (ఇహ్రామ్), పాటించాల్సిన నియమ నిబంధనలు మరియు యాత్రలో అనుసరించాల్సిన పద్ధతులపై విపులంగా వివరించారు. భక్తులకు అర్థమయ్యే రీతిలో ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ అద్భుతంగా బోధించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ హజ్ యాత్ర అనేది ప్రతి ముస్లిం జీవితంలో ఒక అత్యున్నతమైన మరియు పవిత్రమైన ఘట్టమని తెలిపారు . అల్లాహ్ పిలుపు మేరకు హజ్ యాత్రకు ఎంపికైన నంద్యాల నియోజకవర్గ భక్తులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. హజ్ యాత్రలో పాటించాల్సిన నియమ నిబంధనలు క్లిష్టంగా ఉంటాయని, అందుకే ఇక్కడ ఇచ్చే శిక్షణ తరగతులను ప్రతి యాత్రికుడు క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని సూచించారు. సరైన అవగాహన ఉంటేనే అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు పూర్తి చేసుకోగలరని తెలిపారు. యాత్ర సమయంలో క్రమశిక్షణతో ఉండి, మన దేశ గౌరవాన్ని కాపాడాలని కోరారు. పవిత్ర మక్కా, మదీనా సందర్శన సమయంలో దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని యాత్రికులను కోరారు. హజ్ యాత్రికులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం మరియు పార్టీ పరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ హజ్ యాత్రికుల సందేహాలకు తగిన సమాధానాలు ఇచ్చారు. విమానం ఎక్కినప్పటి నుండి యాత్ర పూర్తి చేసుకుని తిరిగి వచ్చే వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల (ఇరాన్-ఇజ్రాయిల్-అమెరికా ఉద్రిక్తతలు) నేపథ్యంలో, అల్లాహ్ కరుణాకటాక్షాలతో యాత్రికులందరూ సురక్షితంగా హజ్ యాత్ర పూర్తి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ విద్యాసంస్థల పరిపాలన అధికారి రఫీ అహ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్, అబ్దుల్ హాజీ మౌలానా, ముల్లా మహబూబ్ బాషా, రషీద్, హజ్ కమిటీ సభ్యులు, ఆర్కే ఫంక్షన్ హాల్ యాజమాన్యం మరియు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక...** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా 9మంది లబ్దిదారులకు అందిన రూ. 6,56,890 విలువ గల చెక్కులను ఎంపీ, పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు...అర్హులైన ప్రతి ఒక్కరూ సీ.ఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# గంజాయి విక్రయాస్తే కేసులు నమోదు చేస్తాం

### మంత్రాలయం లో ఆపరేషన్ వజ్ర పహార్ కార్యక్రమం

### -ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి



**మంత్రాలయం, న్యూస్** : గంజాయి విక్రయాలు చేస్తున్న వారు స్వచ్ఛందంగా నిలిపివేయాలని, లేదంటే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి అన్నారు. శనివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన మంత్రాలయంలో ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ భార్గవి నేతృత్వంలో మంత్రాలయం సర్కిల్ సీఐ రామాంజులు , ఎస్సై మల్లికార్జున్ అధ్వర్యంలోఆపరేషన్ వజ్ర పహార్‌లో భాగంగా విస్తృత స్థాయి కార్డన్ & సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా మంత్రాలయం లోని లాడ్జిలు, అనుమానిత ప్రాంతాలు, అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద లాడ్జిలలో తనిఖీ మరియు రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేసి వారిని విచారణ చేశారు. వీడియోగ్రాఫర్ పర్యవేక్షణలో సోదాలు నిర్వహించారు. అనంతరం రికార్డులు లేని బైకులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ భార్గవి మాట్లాడుతూ మంత్రాలయం పట్టణంలో అనుమనిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ప్రజలను కోరారు. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీమఠం చుట్టుపక్కల బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారీ కేంద్రాలు, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణం కల్పించడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతం కావడంతో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పట్టణంలోలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.అనంతరం రికార్డులు సరిగా లేదని ద్విచక్ర వాహనాల కు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సీఐ లు , ఎస్ఐ లు కానిస్టేబుల్ , తదితరులు ఉన్నారు.



# మురళీధరుని రూపంలో పరమాత్ముని లీలావతారం.. మురిసిపోయిన ఏకశిలా నగరం



**కడప ఒంటిమిట్ట బ్యూరో చీఫ్ మార్చి 28 నంది పత్రిక** ఒంటిమిట్టలో కన్నులపండువగా కోదండరామయ్య 'వేణుగాన' అలంకార దర్శనం

**ఒంటిమిట్ట,** త్రేతాయుగపు రాముడు, ద్వాపరయుగపు కృష్ణుడై వేణువును చేబూనితే.. ఆ దృశ్యం భక్తజనావళికి సాక్షాత్తు వైకుంఠ దర్శనమే అవుతుంది. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం, రామయ్య తండ్రి వేణుగాన అలంకారంలో కొలువుదీరి భక్తులను మంత్రముగ్ధులను చేశారు. పిల్లనగ్రోవి ధరించి, చిరునవ్వులు చిందిస్తూ దర్శనమిచ్చిన స్వామివారిని చూసి భక్తులు పులకించిపోయారు.

**నాదనీరాజనాల మధ్య నడయాడిన నల్లనయ్య** మంగళవాయిద్యాల సమ్మేళనం, వేదపండితుల మంత్రఘోషల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. సన్నాయి నాదాలు ఆకాశాన్ని తాకుతుంటే, భక్తుల 'గోవింద' నామస్మరణలతో ఏకశిలా నగరం ప్రతిధ్వనించింది. పురవీధుల గుండా స్వామివారు కదులుతుంటే, భక్తులు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి, అగరుధూపాలతో నీరాజనాలు సమర్పించారు.

కళాకారుల భక్తి ప్రపత్తులు - కేరళ వాయిద్యాల హోరు

ఈ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆధ్యాత్మికతను శిఖరాగ్రానికి చేర్చాయి:కేరళ వాయిద్య విన్యాసం: కేరళ నుండి వచ్చిన కళాకారులు తమ సంప్రదాయ శైలిలో చేసిన వాయిద్య ప్రదర్శనలు, లయబద్ధమైన నృత్యాలు భక్తులలో ఉత్తేజాన్ని



నింపాయి.భజన బృందాల కోలాహలం: గజ్జెల సవ్వడితో, తాళాల హోరుతో భజన బృందాలు చేసిన సంకీర్తనలు పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మికతతో నింపివేశాయి.

**కైవల్య ప్రాప్తిగా భక్తుల భావన** వేణుగాన అలంకారంలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు హరించి, మనశ్శాంతి లభిస్తుందని భక్తుల నమ్మకం. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కర్పూర హారతులు ఇచ్చారు.

# శ్రీశైలం ముంపు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి : సిపిఎం.

### మూడోరోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు.

### దీక్షలకు మద్దతు తెలిపిన సిపిఎం నాయకులు.



**నందికొట్కూర్ మార్చి 28 ( నంది పత్రిక)** దశాబ్దాలుగా ముంపు బాధితులకు సరైన న్యాయం జరగలేదంటూ, తాము అధికారంలోకి వస్తే శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి న్యాయం చేస్తామన్న కూటమి ప్రభుత్వము మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ శ్రీశైలం ముంపు బాధిత కుటుంబాలు శనివారం 3వ రోజు ముంపు బాధితులు జయన్న, చంద్రశేఖర్, మురళి, జమ్మన్న, లింగమయ్య, నాగేంద్ర, జనార్ధన్ రెడ్డి లు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సిపిఎం పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎస్.రత్నం లు సందర్శించి తమ మద్దతు తెలియజేస్తూ శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా సర్వసం కోల్పోయిన ముంపు బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఇది తగదని వారు హెచ్చరించారు. ప్రభుత్వాల అలసత్వం వల్ల పదుల సంఖ్యలలో బాధిత కుటుంబాల సభ్యులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. జాబ్ కాలండర్ విడుదల చేస్తూ నీటి ముంపు బాధితుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమని తక్షణమే కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేస్తూ ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో శ్రీశైలం ముంపు బాధిత కుటుంబాలతో కలిసి జీవో 98 బాధితులకు న్యాయం జరిగేంతవరకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ముంపు బాధితులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలో రెండు పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న పది పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శనివారం పది పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బయలాజికల్ సైన్స్ పరీక్షను విద్యార్థులు రాశారు. కొత్తపల్లి పరీక్షా కేంద్రం నందు 156 మందికి గాను 156 మంది హాజరు అయ్యారని చీఫ్ ఎగ్జామినర్ సుబ్బారెడ్డి, గోకవరం పరీక్ష కేంద్రం నందు 90 మంది విద్యార్థులకు గాను 86 మంది హాజరు కాగా 4 గైహాజరు అయ్యారని ఆపరీక్ష కేంద్రం చీఫ్ ఎగ్జామినర్ వెంకటస్వామి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసువారు 144 సెక్షన్ అమలులో ఉంచారు

# శ్రీ మద్దిలేటీ స్వామి దేవస్థానం అభివృద్ధికి విరాళం.



**బేతంచెర్ల మార్చి 28 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రం లక్షలాది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి, కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన చాటకొండ విజయ కృష్ణ లక్ష్మీ దేవి దంపతులు రూ 101116 లు. విరాళంను ఉప కమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు కు అందజేశారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల రథోత్సవ కార్యక్రమం



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని ఎదురుపాడు గ్రామంలో ఉన్న రామాలయం కమీటి. ఆధ్వర్యంలో సీతారాముల వార్ల రథోత్సవ కార్యక్రమం శనివారం పురోహితులు రాంమోహన్, హరికృష్ణల, వేధమంత్రోశ్చరణల నడుమ గ్రామ పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా భక్తులు. గ్రామస్థులతో కలసి ఆలయపురోహితులు సీతారాముల ఉత్సవమూర్తుల విగ్రహాలను గ్రామంత పల్లకిలో వేయించింప చేసి ఊరేగింపు చేశారు. భక్తులు రథాన్ని పూలమాలలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలను రథంలో వేయించింపచేసి, ఆలయపురోహితులు ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. మేళతాళాలు, భాజా బజంత్రిలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామంలోని పురవీదుల వెంట ఊరేగింపుగా రథోత్సవకార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. తేరును భక్తులు లాగుచుండగా గ్రామస్థులు, మహిళలు, యువతులు ఉత్సవమూర్తులకు కాయా కర్పూరం సమర్పించి సీతారాములను భక్తిశ్రద్ధలతో పూజించుకున్నారు. ఈ రథోత్సవ సన్నివేశాన్ని తిలకించేందుకు వివిధప్రాంతాలనుండి భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో వచ్చి భక్తి పరవశులయ్యారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

### - ఎంపిడిఓ మేరీ

**కొత్తపల్లి - నంది పత్రిక:** గ్రామాలను ప్రతి ఒక్కరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషిచేయాలని ఎంపీడీఓ దాసరి మేరి, ఎంపీపీ కుసుమలత, ఎంఈఓ నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని దుద్యాల గ్రామంలో ఎంపీడీఓ, ముసలిమడుగు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎంఈఓల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. దుద్యాలలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పొడి, తడిచెత్తల సేకరణకోసం టబ్బులు అందజేశారు. ప్రజలు గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలంటే తడి, పొడి చెత్త వేరు. వేరుగా స్వచ్ఛభారత్ కార్మికులు వచ్చినప్పుడు వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛగ్రామాల కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.



# ఉమ్మడి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన.. టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, సిఐ. సుబ్రహ్మణ్యం



**జూపాడుబంగ్లా :మార్చి: 29: (నంది పత్రిక)** మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఉమ్మడి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు గ్రామస్తులకు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుణ్యానికి ఆరోగ్యానికి దోహదపడతాయని అదేవిధంగా గెలుపు ఓటమిలో సహజమేనని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో స్నేహభావంతో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డ సుధాకర్, నల్లబోతుల రాముడు, గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, జూపాడుబంగ్లా ఎస్ఐ. కే మల్లికార్జున, బాలకృష్ణుడు, నరసింహుడు, పద్మనాభం, తెలుగు లక్ష్మయ్య, హనుమంతు, సాయి బాబా, జనసేన ప్రదీప్ కుమార్, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# శ్రీశైలం దేవస్థానంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమం





**శ్రీశైలం మార్చి 28(నంది పత్రిక)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని (28.03.2026) దేవస్థానం పరిపాలనాభవనము వద్ద స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించ బడింది. దేవస్థానం ఉపకార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, దేవస్థానంలోని ఆయా శాఖల యూనిట్ అధికారులు, పలు విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది ఈ ప్రతిజ్ఞ కార్యక్రమములో పాల్గొని స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమములో ముందుగా దేవస్థానం అధికారులు మాట్లాడుతూ "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్" (వ్యర్థ రహిత సంస్థలు) అనే థీమ్‌తో ఈ రోజు పలుచోట్ల ఈ కార్యక్రమం చేపట్టబడిందన్నారు. ఇందులో ప్రతి సంస్థ స్థాయిలోనే తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరుచేయడం లాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తడి చెత్తను తగు విధంగా ప్రాసెస్ చేయడం ద్వారా సేంద్రియ ఎరువులుగా మార్చడం, పొడివ్యర్థాలను శాస్త్రీయంగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపించి ఆదాయవనరులుగా మార్చడం, ప్రమాదవ్యర్థాలను విడిగా సేకరించి సంబంధిత సంస్థలకు అప్పగించడం మొదలైన అంశాలు ఉన్నాయన్నారు.

అదేవిధంగా వర్షపు నీటినిల్వ కోసం కూడా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను శాస్త్రీయంగా రూపొందించుకునే అంశం కూడా ఉందన్నారు. తరువాత దేవస్థానం సిబ్బంది అందరు కూడా నిర్దిష్ట నమూనాలోని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయడం జరిగింది. పరిసరాల పరిశుభ్రం కొరకు ప్రతీరోజు కొంత సమయం కేటాయించ బడుతుందని,

స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండటం జరుగుతుందని, తోటివారికి కూడా "స్వచ్ఛతపై అవగాహన కల్పించడం జరుగుతుందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించడానికి, రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని ప్రతిజ్ఞ చేశారు." అనంతరం క్షేత్రపరిధిలోని విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టబడింది.





# చలివేంద్రం ప్రారంభించిన కమిషనర్ ఎన్.మౌర్య.



నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ ఎన్.మౌర్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల వలన ప్రజలకు ఇబ్బంది లేకుండా నగరంలో చెలివేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ చలి వేంద్రాల ద్వారా సురక్షితమైన చల్లని నీటితో పాటు మజ్జిగ కూడా అందిస్తున్నామని తెలిపారు. అలాగే నగరంలోని ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా కూడళ్ళలో, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నీడ (ఒష్ణుసవం) ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు ఎండల్లో ఎక్కువ తిరగవద్దని తెలిపారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నగరంలో మరిన్ని చలివేంద్రాలు, నీడ (ఒష్ణుసవం) ఏర్పాటు చేసేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డి.ఈ.మధు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర లో ఉత్తమ ఫలితాలు వస్తాయి.





## కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 28 నంది పత్రిక** స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం ఎస్వీయు ఆడిటోరియం వద్ద "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూటీన్స్" తీమ్ తో చెత్త నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఎస్వీయు రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ లు పాల్గొని చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎస్వీయు లైబ్రరీ వద్ద పరిసరాలు శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనవరి 2025 నుంచి ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు ప్రత్యేక తీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్ థీమ్ తో యూనివర్సిటీ లో చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గత ఏడు సంవత్సరాల ముందు నుండి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని తెలుప్పారు. అయినా పలు చోట్ల వినియోగం జరుగుతోందని తెలిపారు. ఇన్స్టిట్యూషన్ లోని విద్యార్థుల్లో మార్పు వస్తే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిర్మూలించవచ్చునని తెలిపారు. మన దగ్గర ఉత్పత్తి అయ్యే చెత్తను మనమే నిర్వహణ చేస్తే మనం మొక్కలకు వినియోగించ వచ్చునని తెలిపారు. పొడి చెత్త రిసైకిల్ చేయించాలని తెలిపారు. జీరో వేస్ట్ కొరకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఫోర్ బిన్ సిస్టం ద్వారా తడి, పొడి, ప్రమాదకర వ్యర్తాలు, ఈ వేస్ట్ అనే నాలుగు రకాలుగా చెత్త ను వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హోమ్ కంపోస్ట్ చేసి మొక్కలకు ఎరువుగా వినియోగించుకునేలా విద్యార్తులు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎనర్జీ ఏఫిషియేన్సీ లో భాగంగా ఎల్.ఈ.డి. లైట్స్ వినియోగించడం, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వంటివి చేయాలని తెలిపారు. తద్వారా ఎనర్జీ వినియోగం తగ్గి పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. స్ట్రీట్ ప్లే చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్య ద్వారా వినూత్న ఆవిష్కరణలు:

## ప్రిన్సిపాల్ లక్ష్మణరావు




**మహానంది, మార్చి 28 (నంది పత్రిక):–** విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రయోగాత్మక విద్య ద్వారా వినూత్న ఆవిష్కరణలు చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు పేర్కొన్నారు.శనివారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆధ్వర్యంలో 3 రోజుల కమ్యూనిటీ అవుట్‌రీచ్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మణరావు మాట్లాడుతూ...విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా శక్తి పెరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు ఈ ప్రాజెక్టుల రూపకల్పనలో 'ఫా రోబోటిక్స్ లిమిటెడ్' నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి, సాంకేతిక మెళకువలను నేర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొని, తమ ప్రతిభతో 10 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు.అనంతరం విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా మొమెంటోలు, మెడల్స్,ప్రశంసా పత్రాలను అందజేశారు. ఏటిఎల్ ఇన్చార్జి రాజశేఖర్ పర్యవేక్షణలో నిర్వహించబడ్డ ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ పీర్ బాషా, సైన్స్ ఉపాధ్యాయులు ఆసిఫా,మురళి తదితరులు పాల్గొన్నారు.



# బేతంచెర్లలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం.

**బేతంచెర్ల మార్చి 28 ( నందిపత్రిక ).** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించేటువంటి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, గౌరవ కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం నుండి శేషారెడ్డి హై స్కూల్ వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ మానవహారంగా ఏర్పడి పర్యావరణం గురించి, తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త గురించి తెలియజేయడం జరిగింది. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయడమైనది. అదేవిధంగా నగర పంచాయతీ కార్యాలయం నందు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ స్టేట్ రిసోర్స్ పర్సన్ నీలిమ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ మేహరున్నిస, ఎంపీడీవో ఫజుల్ రహమాన్, డిప్యూటీ తహసిల్దార్ మారుతి ,హౌసింగ్ ఈ ఈ కృష్ణారెడ్డి,అర్బన్ హెల్త్ డాక్టర్లు గవర్నమెంట్ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ పి సుధారాణి గవర్నమెంట్ ఐటిఐ ట్రైనింగ్ ఆఫీసర్ సిహెచ్.విద్యాసాగర్.బ్యాంక్ అధికారులు, ఐసి డిఎస్ సూపర్వైజర్లు నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది , మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, పాలిటెక్నిక్ కాలేజ్, ఐటిఐ కాలేజ్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు మరియు పొదుపు సంఘాల మహిళలు పాల్గొనడం జరిగింది.



# శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన



**మహానంది మార్చి 28 (నంది పత్రిక):–** మహానంది మండలం అల్లినగరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శక్తి యాప్ పై నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం పోలీసులు అవగాహన కల్పించారు.శక్తి టీం పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్,వెంకటేశ్వర్లు,రఫీ,మహిళా పోలీస్ లక్ష్మీదేవిలు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.తిను బండారాలు ఇచ్చిన తీసుకోరాదన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.అత్యవసర సమయాలలో 112 నెంబర్ సంప్రదించాలన్నారు.ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.టీచర్లకు శక్తి ఆప్ గురించి వివరించి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కళ్యాణోత్సవ ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన





**కడప ఒంటిమిట్ట బ్యూరో చీఫ్ మార్చి 28 నంది పత్రిక** ఏప్రిల్ 1వ తేదిన ఒంటిమిట్టలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై శనివారం టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్, టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో కళ్యాణ వేదిక, హెలిప్యాడ్, ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అదనపు ఈవో, జిల్లా కలెక్టర్ కలిసి టీటీడీ, జిల్లా అధికారులతో ఆలయ సమీపంలో ఉన్న సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో అధికారులతో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుని సమిష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. భక్తులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని చెప్పారు. ఏర్పాట్లపై భక్తుల నుండి విభాగాల వారీగా అభిప్రాయాలు సేకరిస్తామని తెలిపారు. ప్రతి చిన్న సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యాచరణ సమర్థవంతంగా ఉండేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, పోలీసు, ఫైర్, ఎస్డీఆర్ఎఫ్, వైద్య, ఏపీఎస్ఆర్టీసీ, ప్రజా సంబంధాల శాఖ తదితర వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణోత్సవానికి పూర్తి సన్నద్ధతతో సమాయత్తంగా ఉండాలన్నారు. ఎండ తీవ్రతకు భక్తులు డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉండటంతో వైద్యులు ముందు జాగ్రత్తగా అందుకు తగిన విధంగా మందులు, అంబులెన్సులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేసేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ, జిల్లా మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

-

# పసుపలలో బండ లాగుడు పోటీలు

## పోటీలను ప్రారంభించిన బిసి రాజారెడ్డి



**బనగానపల్లె మార్చి 28నందిపత్రిక** శ్రీరామ నవమి పండుగ సందర్భంగా బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామంలో గ్రామ పెద్దలు రైతుల ఆధ్వర్యంలో వృషభరాజములకు బండ లాగు పోటీలు నిర్వహిస్తున్నారు.శనివారం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బండలాగు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో మొత్తం 17 ఎడ్ల జతలు పాల్గొనగా పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. పోటీలను ప్రారంభించిన అనంతరం బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ బండ లాగుడు పోటీలతో రైతుల్లో నూతనోత్సాహం నెలకొంటుందని అన్నారు. గ్రామాల్లో రైతు సంబరాలను ఏర్పాటు చేయడం వల్ల రైతుల్లో నూతనోత్సాహం, ఐకమత్యం పెంపొందుతాయన్నారు. ముఖ్యంగా మన రాయలసీమ ప్రాంతంలో రైతు సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసే బండలాగుడు పోటీలను తిలకించేందుకు రైతులు, గ్రామీణ ప్రజలు ఎంతో ఆసక్తి కనబరుస్తారన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ నవమి సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ పోటీలో మొత్తం 17 ఎడ్ల జతలు పాల్గొన్నాన్నాయి. విజేతలుగా నిలిచిన వృషభ రాజముల యజమానులకు మొదటి బహుమతి కింద రూ.50,000 , రెండో బహుమతి రూ.40,000, మూడో బహుమతి రూ.30,000, నాలుగో బహుమతి రూ.20000, ఐదవ బహుమతి రూ.10000 చొప్పున అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రా లో బాగంగా కంపోస్టు తయారీ బిన్స్ పంపిణీ మున్సిపల్ కమిషనర్ పి కిషోర్

## పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి



**ఆళ్లగడ్డ ప్రతినిధిమార్చి 28, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్ కు కంపోస్టు తయారీ బిన్స్ ను పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ ఈ నెలలో మూడవ శనివారం రంజాన్ పండుగ సెలవు దినం రావడంతో ప్రస్తుత శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జీరో వేస్టేజ్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని సిబ్బంది శ్రమదానం చేసి శుభ్రపరచడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని ఇందులో భాగంగా తమ కార్యాలయం ఆవరణలో కూడా నీటి నిలువ ఉండేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇకపై ఇల్లు అపార్ట్మెంట్స్ నిర్మించే ప్రజలకు కూడా ఇంకుడు గుంతలు నిర్మిస్తేనే ప్లాన్ అప్రూవల్ చేసేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి స్వయంగా పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు సిబ్బందితో కలిసి కార్యాలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు ఆదర్శంగా ఉండాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు , ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, వెలుగు సి సి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన తహసిల్దార్





**బనగానపల్లె మార్చి 28 నంది పత్రిక** కోవెలకుంట్ల మండల పరిధిలోని బీసీ సంక్షేమ వసతి గృహాలను తహసీల్దార్ పవన్ కుమార్ రెడ్డి శనివారము ఆకస్మిక తనిఖీ చేశారు గుల్లదుర్తి బాలుర వసతి గృహాన్ని కోవెలకుంట్లలోని బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసి వసతి గృహాల గదులలో పారిశుధ్యం, వంటకు వాడుతున్న రేషన్ ఇతర సామాగ్రిని పరిశీలించారు. గుళ్ళదుర్తి బీసి బాలుర హాస్టల్ వార్డెన్ అందుబాటులో ఉండడంలేదని విమర్శలు రావడంతో తహసీల్దార్ ఆమెను ప్రశ్నించారు.నిర్దేశించిన మెనూ ప్రకారము పిల్లలకు సమయానికి ఆహారాన్ని అందించాలని వార్డెన్ కు సూచించారు.

# కోవెలకుంట్ల , గుళ్ళదుర్తి బీసీ హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలి. సిపిఎం డిమాండ్



**బనగానపల్లె మార్చి 28నందిపత్రిక** బనగానపల్లె నియేజకవర్గంలోని కోవెలకుంట్ల మండల పరిధిలోని కోవెలకుంట్ల మరియు గుల్లదుర్తి బీసీ సంక్షేమ హాస్టల్స్ వార్డెన్ ల పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని సీపిఎం నాయకులు సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం సుధాకర్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల పట్ల వార్డెన్స్ చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి పైన కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ హాస్టళ్లకు మెనూ ప్రకారం భోజనాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన వీటిని కింది స్థాయిలో అమలు చేసే విషయంలో వార్డెన్లు చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. విద్యార్థుల సంఖ్య రికార్డులో ఒకరకంగా ఉంటే హాస్టల్లో ఉండే విద్యార్థుల సంఖ్య ఒకలా ఉందని అలాగే విద్యార్థులకు కేటాయించిన మంచాలు గాని ఇతర సౌకర్యాలు అనగా హాస్టల్లో శుభ్రత మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు పరిశుభ్రత వీటిని గాలికి వదిలేసారని అన్నారు. వార్డెన్ల పర్యవేక్షణ అస్సలు లేదని అందులో పని చేసే వంట మనసులే వార్డెన్లు గా మారాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాబట్టి తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని ఆయా వార్డెన్ ల పై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల క్షేమం చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రఘు, నరేష్ ,శివ పాల్గొన్నారు.

# రైతాంగ, కార్మిక సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత.



**కేసముద్రం, మార్చి 28(నంది పత్రిక):**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యుత్ విత్తన చట్టాలు, కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్ లు ఉపసంహరించుకోవాలని, అమెరికాతో భారత ప్రభుత్వం చేసుకున్న ట్రేడ్ డీల్ వల్ల భారత వ్యవసాయం నిర్వీర్యం అవుతుందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు రద్దు చేసి ఉపసంహరించుకోవాలని కోరుతూ శనివారం కేసముద్రం తహశీల్దార్ కు తహశీల్దార్ కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బండపెల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బల యాకూబ్ రెడ్డి, ఎఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి ఆవుల కట్టయ్య, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్, ఎఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన్ చారి, రైతుకూలీ సంఘం మండల నాయకులు సపావట్ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో అంకూర్ సీడ్స్ క్షేత్ర ప్రదర్శన.




**కేసముద్రం, మార్చి 28(నంది పత్రిక):**నారాయణపురం గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన రైతు బాదావత్ వెంకన్న చేనులో అంకూర్ విత్తన కంపెనీ తరపున మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్ మాట్లాడుతూ అంకూర్ కంపెనీలో ఆదిత్య రకం మొక్కజొన్న మంచి విత్తనమని రైతులకు మొక్కజొన్న దిగుబడి గురించి వివరించారు. ఆదిత్య రకంతో పాటు అంకూర్ కంపెనీలో భాస్కర, భాను అనే మొక్కజొన్న రకాలు కూడా ఉన్నాయని, రైతులకు మంచి దిగుబడి వచ్చే విత్తనాలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. అంకూర్ విత్తనాలు వాడకం వల్ల రైతులకు మంచి దిగుబడులతో పాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం రైతు బాదావత్ వెంకన్నను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దిలేటీ స్వామి దేవస్థానం అభివృద్ధికి విరాళం.



**బేతంచెర్ల మార్చి 28 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రం లక్షలాది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి, కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన చాటకొండ విజయ కృష్ణ లక్ష్మీ దేవి దంపతులు రూ 101116 లు. విరాళంను ఉప కమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు కు అందజేశారు.

# యాగంటి స్వామి దర్శనార్థం కర్నూలు ఎస్పీ



**బనగానపల్లె మార్చి 28నందిపత్రిక** యాగంటి ఉమామహేశ్వర స్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శ్రూూ శనివారం కుటుంబసమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి, చైర్మన్ బంది మౌలీశ్వర రెడ్డి ఎస్పీ కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు, వేదాశీర్వచనం అందజేశారు.కార్యక్రమములో అర్చకులు, ఆలయ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పారాక్వాట్ (గడ్డిమందు) వద్దు ప్రజల ప్రాణాలే ముద్దు (ప్రాణం మిన్న విషం వద్దు)

**కరీంనగర్. మార్చి 28 . (నంది పత్రిక**):పారాక్వాట్ అనే రక్కసి
వద్దు పచ్చని చేలల్లో
విషపు చుక్కలు చల్లద్దు.రైతుల పంట పొలాల్లోవాడే
పారక్వాట్ ఆత్మహత్యలకు
సాధనమైంది.గట్లపై కాలువలపై మొలిచే
పిచ్చిగడ్డినిచంపే ఘాటైనమందు
ప్రజల ప్రాణాలకే ముప్పైంది.పారాక్వాట్ వాడకం వల్ల
నేల బీడుగా మారిపోతుంది
నేల చచ్చు బడి పోతుంది
దీర్ఘకాలంలో భూమి
పంటలకు పనికిరాదు
భూమి ఉత్పత్తి ఉత్పాదకత
తగ్గిపోతుంది ఆహారసమస్య
ఏర్పడుతుంది
భూమి నిస్సారమై
పంటలు పండవు
పంటల దిగుబడి
తగ్గిపోతుంది.ఆత్మహత్య చేసుకోవాలనుకునే
వారికి ఈ మందు చౌకగా
లభించడం వల్ల ఈ మందు తాగి
తెలంగాణలో దాదాపు 20 శాతం ఆత్మహత్యలకు పాల్పడినట్లు
సర్వేల్లో తేలింది.వర్షాలు పడినప్పుడు
పంటపొలాల్లోని నీరు
చెరువుల్లోకి వెళ్లడం వల్ల
భూగర్భ జలాలు కలిషితమై
జల కాలుష్యం పెరిగిపోయి
ప్రజలు తీవ్ర అనారోగ్య
సమస్యలు
ఎదుర్కుంటున్నారు.నేల తల్లి విషత్యమై
పంటల్లో రసాయనాలు
కలిసి
పసి పాపాల ప్రాణాలను
బలి తీసుకుంటున్న
సంఘటనలు
చోటుచేసుకోవడం
శోచనీయం .తల్లి లాంటి నేలను విష
తుల్యం చేయద్దు
భావితరాల ఆరోగ్యానికి
తూట్లు పొడవద్దు.కలుపు మొక్కల
నాశనానికంటే
కన్న పిల్లల రక్షణ మిన్న.లాభాల వేటలో ప్రజల
ప్రాణాలను బలిపెట్టవద్దు
రసాయన రక్కసిని మన
పొలాల్లోకి రానీయవద్దు.పారాక్వాట్ విషానికి
విరుగుడు లేదు దీని వాడకం
వల్ల అవయవాల వైఫల్యం
కిడ్నీలు కాలేయం
చర్మ వ్యాధులు
చూపు మందగించడం
లేదా కోల్పోవడం
క్యాన్సర్ నరాల
వ్యవస్థ చచ్చుబడి
మనిషి కదలలేని
స్థితికి చేరుకునే
దుస్థితి దాపురించి
ఊపిరితితులపై
తీవ్రప్రభావం చూపి
శ్వాస సంబంధిత
ఇబ్బందులు తీవ్రమై
ప్రజారోగ్యం ప్రమాదానికి
గురౌతుంది.ఈ మందు విషం రక్తంలో
కలిస్తే 95 శాతం
మరణాలు
సంభవిస్తున్నాయని
పారాక్వాట్ మందు వల్ల
ఫల్మనరీ ఫైబ్రోసిస్
అనే వ్యాధి వస్తుందని
వైద్య నిపుణులు
వైద్య ఆరోగ్య సర్వేలు
తెలుపుతున్నాయి.పారాక్వాట్ ను నిషేధిదాం
ప్రజల ప్రాణాలను కాపాడుదాం
లాభాల కన్నా జన క్షేమమే
మిన్న.సేంద్రీయ ఎరువులతో
పసిడి పంటలు పండిద్దాం
విష రహిత ఆహార పదార్థాలను
రేపటి తరానికి అందిద్దాం.విషపు రసాయనాలను
నిషేధిద్దాం ప్రకృతిని ప్రేమిద్దాం
ఆరోగ్యాన్ని కాపాడుదాం.పంట పొలాల్లో ఈ మందు
పిచికారి చేసేటపుడు
రైతు కూలీలు జాగ్రత్తలు పాటించాలి.మాస్కులు బ్లౌజులు ధరించాలి
వ్యవసాయాధికారులు
వ్యవసాయ సబ్సిడీలకే
పరిమితం కాకుండా
రైతులకు ప్రత్యామ్నాయ
మందుల వాడకం గురించి
అవగాహన కల్పించాలి .మట్టి తల్లిని నమ్ముకో
ఆరోగ్యాన్ని పెంచుకో
పచ్చని ప్రకృతి ప్రజల
ఆస్తి కావాలి
ప్రకృతి రక్షణ అందరి
బాధ్యత కావాలి
పరిశుభ్రమైన గాలి
స్వచ్ఛమైన నీరు
జీవరాశికి జీవనాధారం
ముందు జాగ్రత్తతో
అడుగులు వేద్దాం
సురక్షిత సమాజాన్ని
నిర్మిద్దాం.పారక్వాట్ వాడకం
కాన్సర్ హేతువని
డబ్ల్యూ టీ ఓ చేసిన
హెచ్చరిక రైతాంగానికి
ప్రభుత్వ వ్యవసా
యాధికారులకు
కనువిప్పు కావాలి.జలచరాల మరణానికి
కారణమవుతున్న
ఈమందును
తక్షణమే నిషేధించాలి.పొలాల్లో ఇబ్బడి ముబ్బడిగా
ఈ మందును చల్లడం వల్ల
సూక్ష్మ జీవులు నశించి
భూసారం కోల్పోయి
రైతాంగానికి వ్యవసాయం
గిట్టుబాటు కాక
పట్టణాలకు వలసలు
పెరిగాయి .ప్రజల ప్రాణాలకు ప్రాణాంతకంగా
పరిణమించిన పారక్వాట్ గడ్డి
మందును ప్రభుత్వం నిషేధించాలి
ప్రజలకు ఆహార భద్రత
ఆరోగ్యభద్రత కల్పించాలి.సేంద్రీయ వ్యవసాయాన్ని
ప్రోత్సహించాలి భూరక్షణే
కేంద్రంగా జాతీయ వ్యవసాయ
విధానాన్ని రూపొందించి
అన్నదాతలను ఆదుకోవాలి
గ్రామీణ ఆర్థిక వ్యవస్థ
పరిపుష్టికి సమగ్ర చర్యలు
చేపట్టాలి.నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ కరెస్పాండెంట్
జస్టిస్ కుమారయ్య
లా కాలేజీ కరీంనగర్
**(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్**
**హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్**
**జస్టిస్ కుమారయ్య**
**1969 1971)**
**కరీంనగర్**



# పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని ఆకస్మికంగా పరిశీలించిన : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 28 నంది పత్రిక** భీమవరం పట్టణంలోని వీరమ్మ పార్కు రోడ్డులో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఆశ్రమంలో నివసిస్తున్న నిరాశ్రయులతో మాట్లాడి వారి అవసరాలు, సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదలవాడ నాగరాణి ఆధారం లేని నిరాశ్రయులకు ఈ వసతి గృహం ఒక దేవాలయంలాంటిదని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్జీవో సమన్వయంతో ఆశ్రమం నిర్వహించబడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలు సహృదయంతో ముందుకు వచ్చి సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఆశ్రమంలో ఎక్కువగా వృద్ధులు నివసిస్తున్న నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అలాగే, ఆశ్రమంలో మౌలిక వసతులను మెరుగుపరచడం అత్యవసరమని పేర్కొంటూ, తక్షణమే వంట షెడ్డు, బాత్రూంలు, ఫ్లోరింగ్ మరియు ర్యాంపు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నిరాశ్రయుల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారిస్తూ, ప్రతి నెలా క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించాలని ఆదేశించారు. ఆశ్రమ ఆవరణలో ఉన్న 19వ వార్డు సచివాలయాన్ని వేరే అనుకూల ప్రదేశానికి తరలించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ శివప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు..



## గృహ, జనగణన డేటా సేకరణలో ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.




**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 28నంది పత్రిక** భారతదేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతున్న గృహ మరియు జనగణన డేటా సేకరణ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో 2027 గృహ జనగణన డేటా సేకరణ కోసం నియమితులైన ఫీల్డ్ ట్రైనర్లకు నిర్వహించిన రెండో విడత శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ చరిత్రలో తొలిసారిగా గృహ జనగణన ప్రక్రియను పూర్తి డిజిటల్ పద్ధతిలో నిర్వహించడం ఒక కీలక మార్పు అని తెలిపారు. ఈ విధానం ద్వారా ఖచ్చితమైన, విశ్వసనీయమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఫీల్డ్ ట్రైనర్లకు పలు సూచనలు, సలహాలను అందించారు. మాస్టర్ ట్రైనర్లు అందించే మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, తమ పరిధిలోని మండలాలు, మున్సిపాలిటీల్లో పనిచేసే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. డేటా సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, నిర్దేశిత గడువులోగా విధులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సేకరించే సమాచారం ఆధారంగా ప్రభుత్వ ప్రణాళికలు రూపుదిద్దుకోవడం, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన మరియు నాణ్యమైన సమాచారాన్ని సేకరించడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ఈ గణాంకాల ఆధారంగా దేశ అభివృద్ధి స్థాయిని ప్రపంచస్థాయిలో అంచనా వేయటానికి వీలవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డా. కె.సి.హెచ్. అప్పారావు, కలెక్టరేట్ ఎలక్షన్ డ్యూటీ ఎం.సన్యాసిరావు, ఫీల్డ్ ట్రైనర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు మహాకవి పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి సందర్భంగా ఘన నివాళి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ నంది పత్రిక మార్చి 28** భీమవరం జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో శనివారం పద్మశ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పుట్టపర్తి నారాయణాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో ధ్రువతారగా వెలిగిన పుట్టపర్తి నారాయణాచార్యులు "సరస్వతి పుత్రుడు"గా ఖ్యాతి గాంచారని పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచనలు సమాజానికి విలువలు, సంస్కృతి, నైతికతను పరిచయం చేసే మార్గదర్శకాలుగా నిలుస్తాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆయన సాహిత్యం దారిదీపంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి డా.కె.సి.హెచ్.అప్పారావు, కలెక్టరేట్ ఎలక్షన్స్ డి.టి ఎం.సన్యాసిరావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవ్

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 28నంది పత్రిక** జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నివారణ చట్టం అమలుతీరును సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే, ముందస్తుగా లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించే గర్భిణీలు కూడా చట్టప్రకారం శిక్షార్హులేనని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్కానింగ్ కేంద్రాలపై తరచూ తనిఖీలు నిర్వహించి, రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నివారణ చట్టం అమలులో ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ఈ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత కీలకమని పేర్కొంటూ, ముఖ్య కూడళ్ళలో బోర్డులు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సమాజంలో బాలికల పట్ల గౌరవ భావన పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు మరింత బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జి.గీతాబాయి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బద్రి రాజు, సీఐ కృష్ణాజీ, డాక్టర్ ఈ.లక్ష్మి, అదనపు జిల్లా జడ్జి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు...

## నగరంలో అపరిశుభ్రత కనబడితే సంబంధిత పారిశుధ్య సిబ్బందిపై చర్యలు: జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, మార్చి , 28 :** ఏలూరు నగరంలో అపరిశుభ్ర పరిస్థితులు కనపడితే సంబంధిత పారిశుధ్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక శాంతినగర్ లో రోడ్లను, డ్రైన్లను శనివారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, డ్రైన్లలో మురుగునీరు నిలిచి ఉండడంతో నగరపాలక సంస్థ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించకుండా ఉదయం, సాయంత్రం శుభ్రం చేస్తుండాలని , అదేవిధంగా డ్రైన్లలో మురుగునీరు నిల్వ లేకుండా డ్రైన్లలో పూడికతీసి, మురుగునీరు పారేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డులపై చెత్త, డ్రైన్లలో మురుగు నిల్వ ఉంటె దోమలు వ్యాప్తి చెంది, ప్రజలకు అంటువ్యాధులు ప్రబలుతాయన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమం ద్వారా సంపూర్ణ పారిశుద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అందుకు తగినవిధంగా ఏలూరు నగరాన్ని సంపూర్ణ పారిశుద్ధ్య నగరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య పనులను తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, పారిశుద్ధ్య విధులలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఏ . భానుప్రతాప్, ఏలూరు తహసీల్దార్ గాయత్రి, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు

# వ్యర్థ రహితంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు రూపుదిద్దుకోవాలి



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంబ్యూరో చీఫ్ మార్చి 28,నంది పత్రిక** నవ్యాంధ్రను స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యర్థ రహిత సంస్థల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పారిశుద్ధ్య కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రతను పెంపొందించడమే లక్ష్యంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాలు, పట్టణాలు అన్ని స్థాయిలలో శుభ్రతను సాధించడం ద్వారా 2047 నాటికి స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. నవ్యాంధ్రను స్వచ్ఛ ఆంధ్రగా మార్చినప్పుడే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచి, సమాజంలో పరిశుభ్రతపై బాధ్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల స్థాయి నుంచే పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల విద్యార్థులను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేర్చాలని సూచించారు. చెత్త రహిత నగరాలు, పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించి, పర్యావరణ హిత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా పట్టణ ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ వినియోగ వ్యయాన్ని తగ్గించే దిశగా నగరంలో సోలార్ యూనిట్ల వినియోగాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరితో "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో పబ్లిక్ హెల్త్ వర్కర్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అవసరమైన సదుపాయాలపై అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు, రిసోర్స్ పర్సన్స్, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## తీర్మానాలు లేకుండా జిపి నిధులు డ్రా.

### ఎంపీడీవోకు వార్డు సభ్యుడు ఫిర్యాదు.



**కేసముద్రం, మార్చి 28(నంది పత్రిక):** మహమూద్ పట్నం గ్రామ పంచాయతి నిధుల నుండి ఎటువంటి గ్రామసభ నిర్వహించకుండా, ఏ ఒక్క వార్డు సభ్యులకు సమాచారం లేకుండా, తీర్మానం లేకుండానే సర్పంచ్, ఉప సర్పంచ్ లు రూ.98 వేల రూపాయలను డ్రా చేశారంటూ గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు పోలేపాక రాజు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ క్రాంతికి ఫిర్యాదు చేశారు. శనివారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో అడుగగా కనీసం క్యాష్ బుక్ లో నమోదు చేయలేదు. సర్పంచ్ నిరక్షరాస్యుడు అయిన కారణంగా ఉపసర్పంచ్ భర్త పెత్తనం చెలాయిస్తూ ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నాడని ఎంపిడిఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మందుల పిచికారిలో డ్రోన్ ల వాడకం వల్ల రైతులకు లాభం: డిఏఓ సరిత.



**కేసముద్రం, మార్చి 28(నంది పత్రిక):** వ్యవసాయ పంటల సంరక్షణలో మందుల పిచికారి కోసం డ్రోన్ లను ఉపయోగించడం ద్వారా రైతులకు మేలని జిల్లా వ్యవసాయాధికారిణి భూక్య సరిత అన్నారు. శనివారం మహబూబాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ రావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న లతో కలిసి ధన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు రైతులకు డ్రోన్ ద్వారా పిచికారి చేసే యంత్రాలను పరిశీలించి, సొసైటీ నిర్వాహకులు, డ్రోను ఆపరేటర్ తో ఇప్పటివరకు డ్రోన్ ద్వారా పిచికారి చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ ఆపరేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రోన్ తో రైతుల పంట క్షేత్రాలలో పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు సాధారణంగా పిచికారి చేసే పంపులతో పిచికారి చేస్తే శారీరక శ్రమ ఎక్కువగా ఉంటుందని, పిచికారి ఖర్చులు ఎక్కువగా ఉంటాయని, రైతులు పిచికారి చేసే సమయంలో సరైన మాస్కులు, హెల్మెట్లు వాడకపోవడం, ఆప్రాన్లు తొడగకపోవడం, చేతులకు గ్లౌజులు వాడకపోవడంతో మందు శరీరంలోకి వెళ్లడం వలన అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు. కావున రైతు సోదరులు ఆధునిక పద్ధతులను పాటించి, డ్రోన్లతో పిచికారీ చేస్తే ఖర్చులను తగ్గించి, కరెక్టు డోసు పంటలపై పిచికారి చేయడంతో పురుగులను, తెగుళ్లను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. అలాగే సొసైటీలో ఉన్న యూరియా నిల్వలు, యూరియా యాప్ ద్వారా యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి చాయా రాజ్, వ్యవసాయ విస్తరణ అధికారి ధారావత్ రాజేందర్, సొసైటీ సిబ్బంది, డ్రోన్ పైలెట్లు రైతులు పాల్గొన్నారు.

## గిర్నితండా అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీడే.






**కేసముద్రం, మార్చి 28(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపల్ పరిధిలోని గిర్ని తండా అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్లు రమాదేవి, భూక్య కవితల ఆధ్వర్యంలో మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక పాఠశాల హెచ్ఎం జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి. ఆకుకూరలు, గుడ్లు, పాలు, మాంసకృతులు, అంగన్వాడి కేంద్రం ద్వారా లభించే ప్రతిదీ పోషక విలువలతో కూడి ఉంటుంది. కావున పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సంతోషం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు కిశోర బాలికలు, విజయ, అంజలి, శిల్ప, శారద, సరస్వతి, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో 2 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు.

### నలుగురు నిందితులకు రిమాండు.

### కేసముద్రం పోలీసులను అభినందించిన ఎస్పీ, డీఎస్పీ.




**కేసముద్రం, మార్చి 28(నంది పత్రిక):** కేసముద్రంలో గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను శనివారం కేసముద్రం పోలీసులు అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. కేసముద్రం సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం ముత్యాలమ్మ గూడెంకు చెందిన ఎస్కే రఫీ(21), జుజ్జూరు రఘు(21), జమాండ్లపల్లికి చెందిన సముద్రాల శ్రీనాథ్(20), బెస్తవాడకు చెందిన పిట్టల సాయికుమార్(21) అను నలుగురు వ్యక్తులు శనివారం ఉదయం కేసముద్రం బైపాస్ వద్ద గంజాయి తరలిస్తుండగా పట్టుకోని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నలుగురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి గత కొన్ని నెలలుగా ఒరిస్సా నుండి గంజాయి తీసుకోని వచ్చి చిన్న చిన్న పాకెట్స్ లో ప్యాక్ చేసి కేసముద్రం, మహబూబాబాద్ మున్సిపాలిటీ చుట్టుప్రక్కల గల యువతకు అమ్మి వారిని గంజాయికి బానిసలను చేసి డబ్బులు సంపాదిస్తున్నారు. వీరిపై గత నెల రోజులుగా నిఘా ఉంచి పక్కా సమాచారంతో శనివారం అదుపులోకి తీసుకోని వారి నుండి ఒక లక్ష రూపాయల విలువైన 2 కేజీల గంజాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి జైలుకు పంపించి వారి నుండి మహబూబాబాద్ జిల్లాకు సంబందించిన గంజాయి త్రాగే వారి వివరాలు సేకరించామని తెలిపారు. ఎస్పీ ఉతర్వుల మేరకు త్వరలోనే వారిని పట్టుకొని రీ-హ్యాబిటేషన్ సెంటర్ కు పంపించి వారిని గంజాయి మానిపించడం జరుగుతుందని సిఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న నిందితులను పట్టుకున్న కేసముద్రం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, పోలీస్ సిబ్బందిని మహబూబాబాద్ ఎస్పీ డా.పి.శబరీష్ ఐపిఎస్, డీఎస్పీ తిరుపతి రావులు అభినందించారు.

## వేధింపులు ఆపకపోతే ఆత్మహత్యే శరణ్యం

**నంద్యాల మార్చి 28 :(నంది పత్రిక)** సిరివెళ్ల.. వేధింపులు ఆపకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటూ ఓ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించింది. నంద్యాల జిల్లా ఐలూరు గ్రామానికి చెందిన ధర్వేష్ షేక్ ఇలియాస్ యొక్క కుటుంబం గత కొద్ది రోజుల నుండి పొలం విషయంలో వేధింపులకు గురి చేస్తున్నారని విలపించారు. భార్యా పిల్లలను వెంటబెట్టుకొని తన సమస్యలను ఏకరువు పెట్టారు. తమను తమ కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేయడం వల్ల తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి తృటిలో ప్రాణాలు దక్కించుకొని ఇటీవలనే వైద్యశాల నుండి డిశ్చార్జి అయ్యానని విలపించాడు. అయినప్పటికీ తనపై తన కుటుంబం పై కనికరం చూపకుండా వేధిస్తూనే ఉన్నారని సంబంధిత అధికారులు న్యాయం చేయాలని వేడుకున్నారు.



# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని మనోధైర్యంతో ముందుకు సాగాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ మార్చి28 నంది పత్రిక** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసంతో జీవితం ముందుకు నడిపించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. అలాగే, వారి సమస్యల పరిష్కారానికి అధికారులు సేవాభావంతో స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కార ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన దివ్యాంగుల నుండి పిటిషన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీలు సమర్పించేందుకు వచ్చిన దివ్యాంగుల వద్దకే జిల్లా కలెక్టర్ వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు దివ్యాంగులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో మొత్తం 28 అర్జీలు అందినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో ఆరోగ్య సమస్యలు, వైద్య సహాయం, ఉపాధి అవకాశాలు, రూ.15 వేలు పెన్షన్ మంజూరు, బ్యాంకు రుణాలు వంటి అంశాలపై విజ్ఞప్తులు ఎక్కువగా వచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైద్యం, విద్య, ఉపాధి, పెన్షన్లు, ఉచిత ప్రయాణం వంటి పలు రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విశేష సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. దివ్యాంగుల నుండి వచ్చిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు రావడానికి దివ్యాంగులు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సేవాభావంతో సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఉపాధి కోసం వచ్చిన దరఖాస్తులపై స్పందిస్తూ, నిరుద్యోగ దివ్యాంగులకు ప్రత్యేక జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అర్హత మేరకు ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారికి సూచించారు. వ్యాపారాల కోసం రుణాల మంజూరు విషయమై లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మూగ, చెవిటితనం ఉన్న పెనుమత్స నాగ శ్రావణి (పాలకొల్లు), అఖిల్ వర్మ (పాలకోడేరు), జి. సాయి గణేష్ (కొంతేరు)లకు జిల్లా కలెక్టర్ టచ్ ఫోన్లను అందజేశారు.

**ఈ పీజీఆర్ఎస్‌లో అందిన కొన్ని అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన కౌరు నాగేశ్వరరావు తాను డీఎంఎల్టీ కోర్సు పూర్తి చేశానని, ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉద్యోగం లేదా ల్యాబ్ ఏర్పాటు కోసం రుణం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీరవాసరం మండలం కోయ శ్రీనివాస్ తన



వికలాంగురాలైన కుమార్తె వైద్య ఖర్చుల కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటూ పెన్షన్‌ను రూ.15 వేలు పెంచాలని కోరారు పోడూరు మండలానికి చెందిన గన్నా బత్తుల లక్ష్మణ్ కుమార్ డిగ్రీ పూర్తి చేసి, స్పోర్ట్స్ సర్టిఫికెట్లు కలిగి ఉన్నానని, దివ్యాంగుల కోటా లేదా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెనుమదం గ్రామానికి చెందిన బోసుపాముల వెంకటేశ్వరరావు తన కుమారుడికి 90% వికలాంగ ధృవీకరణ ఉన్నదని, ప్రస్తుతం పొందుతున్న రూ.6 వేలు పెన్షన్‌ను రూ.15 వేలు పెంచాలని అభ్యర్థించారు.

ఈ సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.లోకమాన్, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ.వి.సూరిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.అరుణ కుమారి, జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతిరావు, డిఎస్ఓ ఎం.సరోజ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# చెరువులు, కాలువలు, డ్రైన్స్ గట్లపై ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించాలి ..

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**బీమవరం బ్యూరో చీఫ్ మార్చి28 నంది పత్రిక** జిల్లాలో చెరువులు, కాలువలు, డ్రైన్స్ గట్లపై ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణలను వెంటనే తొలగించేందుకు సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు (వాచ్ డాగ్ కమిటీ), పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల పరిధిలోని వాటర్ బాడీస్‌పై ఉన్న ఆక్రమణలను గుర్తించి, తొలగించేందుకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చెరువులు, కాలువలు, డ్రైన్స్ వంటి ప్రజా వనరుల పరిరక్షణకు ఇది అత్యంత అవసరమని తెలిపారు. మండలాల వారీగా ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన ఆక్రమణల విస్తీర్ణం, ఇప్పటివరకు చేపట్టిన తొలగింపు చర్యలపై సమీక్ష నిర్వహించారు. డివిజనల్ మరియు మండల స్థాయిలలో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, ప్రతి వారం ఆక్రమణల తొలగింపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఆక్రమణ ప్రాంతాలలో పట్టాలు మంజూరై శాశ్వత నిర్మాణాలు ఉన్న వాటి వివరాలను సమగ్ర నివేదికగా సమర్పించాలని సూచించారు. ఈ అంశంపై జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా చర్చించి తదుపరి చర్యలు నిర్ణయించబడతాయని తెలిపారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఆక్రమణదారులకు తహసిల్దార్ల ద్వారా నోటీసులు జారీ చేసి, చట్టపరమైన చర్యలతో తొలగింపును చేపట్టి, ప్రగతి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆక్రమణల తొలగింపుపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ గూగుల్ మీట్‌లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ & బి ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజధానిగా అమరావతి సాధన తెలుగు జాతి ఆత్మగౌరవం

**- త్యాగాల నుంచి విజయం వరకు...అమరావతి కోసం పోరాటానికి ఫలితం**

**- అమరావతి మీద నమ్మకం గెలిచింది...అపోహలు కూలిపోయాయి**

**- తెలుగు జాతి గర్వం నిలబెట్టిన సీఎం చంద్రబాబు**

**- ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్ధత తీర్మానంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, బ్యూరో చీఫ్ మార్చి 28నంది పత్రిక** అమరావతిని రాజధానిగా స్థాపించడం తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్ధ తీర్మానం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నో మార్పులు జరిగినప్పటికీ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన రాజధాని నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. విభజన అనంతరం ఏర్పడిన సవాళ్లను ఎదుర్కొంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాల్లో అమరావతి కీలకమని, ఇది అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పించే కేంద్రంగా మారుతుందని తెలిపారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళాన్ని తట్టుకుని, ప్రజల ఆకాంక్షలను నిలబెట్టే దిశగా ముందుకు సాగుతున్నామని, అమరావతి ద్వారా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాయకత్వం వహించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా మంత్రి అభివర్ణించారు.

**ఏపీ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచే రోజు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానం ఒక కీలక మలుపు అని, ఇది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే నిర్ణయం అని మంత్రి పేర్కొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నుంచి ప్రారంభమైన ప్రయాణంలో కర్నూలు, అనంతరం హైదరాబాద్ రాజధానులుగా మారిన చరిత్రను ఆయన గుర్తుచేశారు. 2014లో జరిగిన విభజనతో రాష్ట్రం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నప్పటికీ, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్రానికి ఆశాకిరణంగా మారిందని అన్నారు. ప్రజలు వివేకంతో తీసుకున్న నిర్ణయంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే అవకాశం కలిగిందని, రాజధాని ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని జిల్లాలకు వనరుగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు.

**హైదరాబాద్ వదిలి వచ్చిన సాహసం...ప్రజల కోసం తీసుకున్న నిర్ణయం**

హైదరాబాద్‌ను వదిలి స్వంత రాష్ట్రంలోనే పరిపాలన



కొనసాగించడం ఒక ధైర్య నిర్ణయమని, అది భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేయడానికేనని పేర్కొన్నారు. ఈ క్రమంలో 2014 లో పవన్ కళ్యాణ్ మద్దతును ప్రస్తావిస్తూ, రాష్ట్ర అభ్యున్నతికి కలిసికట్టుగా పని చేసిన విషయాన్ని చెప్పారు. అయితే 2019 తర్వాత ఏర్పడిన పరిస్థితుల్లో ప్రజల ఆశయాలు దెబ్బతిన్నాయని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని గందరగోళానికి గురిచేశాయని విమర్శించారు. వైఎస్ జగన్ ప్రాంతాలు, కులాలు , మతాల మధ్య చిచ్చు పెట్టటం, శాసనసభకు రాకుండా, బయట బ్రోకర్లతో మాట్లాడిస్తాడు, ప్రజలు కూడా వైసీపీ లాంటి రాజకీయ పార్టీ అవసరమా అనేది ఆలోచించాలని అన్నారు. రాజధాని అంశాన్ని వివాదాస్పదంగా మార్చడం, ప్రజల మధ్య విభేదాలు పెంచడం వంటి చర్యలు రాష్ట్ర పురోగతిని దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఆటంకాలను ఎదుర్కొంటూ అమరావతిపై నమ్మకాన్ని నిలబెట్టిన నాయకత్వం ఇప్పుడు చట్టబద్ధత తీసుకువచ్చిందని, ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటే చారిత్రాత్మక అడుగు అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# సిఎస్ఆర్ నిధులు గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి

## సిఎస్ఆర్ నిధులతో రూ 8 లక్షలు విలువ చేసే మహీంద్రా ట్రాక్టరును జిల్లా కలెక్టరు అందించిన గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు



**ఏలూరుబ్యూరో చీఫ్ , మార్చి 28: నంది పత్రిక** జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో శనివారం సిఎస్ఆర్ నిధులతో రూ 8 లక్షలు విలువ చేసే మహీంద్రా ట్రాక్టరును గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు శనివారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులు గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు మొదటి ప్రాధాన్యను ఇవ్వాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధికి, శానిటేషన్ పనుల్లో యంత్రాలు వినియోగం కీలకమని పేర్కొన్నారు. ట్రాక్టరు ద్వారా గ్రామంలో శానిటేషన్, రోడ్ల మరమ్మతులు, మురుగు తొలగింపు వంటిపనులు వేగవంతంగా నిర్వహించవచ్చునని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఈ ట్రాక్టరును గ్రామీణ ప్రజలు పారిశుధ్య అవసరాలకు సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించి, డిపిఓ కి ట్రాక్టర్ ను కలెక్టర్ అందజేశారు. సీఎస్ఆర్ నిధుల నుండి ట్రాక్టర్ ను అందించిన గోద్రెజ్ సంస్థను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్చి రెవిన్యూ అధికారి కె.భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, జిల్లా సిపివో యస్.శ్రీదేవి, ఏవో యన్.వి.నాంచారయ్య, గోద్రెజ్ సంస్థ హెచ్ ఆర్ హెడ్ యస్.సంపదరావు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు విగ్రహం, ప్రాంగణాన్ని ప్రజలకు మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది నిర్వహించేందుకు బాధ్యతలను ఉద్దరాజు ఆనందరాజు ఫాండేషన్‌కు అప్పగింత

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**బీమవరం బ్యూరో చీఫ్ మార్చి 28 నంది పత్రిక** కలెక్టరేట్ ఛాంబర్ నందు శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలిసిన ఆనంద ఫొండేషన్ అధినేత ఉద్దరాజు విశ్వనాథరాజుతో అల్లూరి సీతారామరాజు విగ్రహం, ప్రాంగణం నిర్వహణ, తదితర అంశాలపై చర్చించి నిర్వహణకు సంబంధించిన అనుమతి పత్రాలను అందజేశారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డు ఎ.ఎస్.ఆర్.నగర్‌లో ఉన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం, పార్క్, మ్యూజికల్ ఫౌంటెన్ నిర్వహణ బాధ్యతలను ఉద్దరాజు ఆనందరాజు ఫాండేషన్‌కు రెండు సంవత్సరాల కాలానికి అప్పగించడం జరిగింది. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తూ, జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఫౌండేషన్ స్థలాన్ని శుభ్రంగా, సురక్షితంగా నిర్వహించడంతో పాటు ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మాణాలు లేదా వాణిజ్య కార్యకలాపాలు చేపట్టరాదని తెలిపారు. ప్రజా వినియోగం కోసమే ఈ స్థలాన్ని వినియోగించాల్సి ఉంటుందన్నారు. మున్సిపాలిటీ నీరు, విద్యుత్ సదుపాయాలను అందిస్తూ పర్యవేక్షణ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ఎస్ అర్జీలను అధికారులు సమగ్రంగా పరిశీలించి పరిష్కారం చూపాలి:జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరంబ్యూరో చీఫ్ : మార్చి 28 నంది పత్రిక.** జిల్లాలో ప్రజల నుండి అందుతున్న పీజీఆర్ఎస్ అర్జీలను అధికారులు సమగ్రంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన జిల్లాలో పీజీఆర్ఎస్ ద్వారా అందిన అర్జీల పరిష్కార ప్రగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నవంబర్ నెల నుండి ఇప్పటి వరకు ఐదు నెలల వ్యవధిలో మొత్తం 16,663 అర్జీలను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ పరిష్కారాల నాణ్యతపై ప్రత్యేకంగా ఆడిట్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. అర్జీల పరిష్కారం కేవలం సంఖ్యాపరంగా కాకుండా నాణ్యతపరంగా ఉండాలని, ప్రతి ఫిర్యాదును సవివరంగా



పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు ప్రతిరోజు కనీసం ఒక గంట సమయాన్ని పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి కేటాయిస్తే, నిర్దేశిత గడువులో ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార సమయంలో అధికారులు, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, వారు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, అధికారులు కూడా అదే స్థాయిలో శ్రద్ధతో పని చేయాలని పేర్కొన్నారు.

జిల్లాలో పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ఫిర్యాదుల పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవాలనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ ఎన్.రామ్నాథ్ రెడ్డి, డీఎంఅండ్ హెచ్ఓ జి.గీతాబాయి, డీసీహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతి రావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డీఎస్ఓ ఎస్.సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# రవి సీజన్లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదు :

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం:బ్యూరో చీఫ్ మార్చి 28,నంది పత్రిక** రబి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. రైతులకు పారదర్శకంగా, సకాలంలో, సౌకర్యవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా ధాన్యం సేకరణ కమిటీ సమావేశంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసే విధంగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా పారదర్శక విధానంలో కొనుగోలు ప్రక్రియ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గన్ని బ్యాగులు, తూకం యంత్రాలు, రవాణా వాహనాలు, నిల్వ సదుపాయాలు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం తూకం, నమోదు, రవాణా తదితర ప్రక్రియలు వేగవంతంగా జరిగేలా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతులకు కొనుగోలు విధానం, ధరలు, అవసరమైన పత్రాలు తదితర అంశాలపై ముందుగానే అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునేలా సానుకూల వాతావరణం సృష్టించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్స్ మేనేజర్ ఎం.డి.ఇబ్రహీం, డీఎస్ఓ ఎస్.సరోజ, జిల్లా కోపరేటివ్ అధికారి కె.మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి కె.కృష్ణారావు, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రామరాజు, తదితరులు పాల్గొన్నారు..




# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ చైర్మన్.



**కేసముద్రం, మార్చి 28 (నంది పత్రిక):** మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ ఐఏఎస్ ను కలెక్టర్ కార్యాలయంలో శనివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ చైర్మన్ తో పాటు మహబూబాబాద్ జిల్లా రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ లు తదితరులు ఉన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com